


తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక




సంపుటి :04 సంచిక : 355 ఆంధ్ర ప్రదేశ్ సంపాదకులు బి .అనిల్ కుమార్ మంగళవారం జులై 22 2025

## ఈడీపై సుప్రీంకోర్టు ఆగ్రహం

**-రాజకీయ పోరాటం చేయొద్దని హితవు**

**-అది అధికార దుర్వినియోగమేనని ఆగ్రహం**

**-కర్ణాటక హైకోర్టు తీర్పుపై పిటిషన్ ను తోసిపుచ్చిన సుప్రీం ధర్మాసనం**

సూర్ అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ (ముడా) భూముల అక్రమ కేటాయింపుల కేసులో దాఖలైన పిటిషన్ ను సుప్రీంకోర్టు సోమవారం తోసిపుచ్చింది. ఈ కేసుకు సంబంధించి కర్ణాటక హైకోర్టు తీర్పును ఈడీ సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. ఈ పిటిషన్ ను పరిశీలించిన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కె.వినోద్ చంద్రన్ ల ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. భూముల అక్రమ కేటాయింపుల వ్యవహారంలో కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య భార్య బీఎం పార్వతి, రాష్ట్ర మంత్రి సురేశ్ లకు జారీ చేసిన సమన్లను హైకోర్టు కొట్టివేసిందని ఈడీ గుర్తుచేసింది.ఈ తీర్పును సవాల్ చేస్తూ ఈడీ దాఖలు చేసిన పిటిషన్ ను పరిశీలిస్తూ.. ఈ వ్యవహారంలో ఈడీ రాజకీయ పోరాటం చేస్తోందని సుప్రీం ధర్మాసనం విమర్శించింది. ఇది ముమ్మాటికీ అధికార దుర్వినియోగం



కిందకే వస్తుందని వ్యాఖ్యానించింది. పిటిషన్ పరిగణనలోకి తీసుకోవడంలేదని స్పష్టం చేసింది. ఈడీని రాజకీయ పోరాటాలకు ఎందుకు ఉపయోగిస్తున్నారంటూ న్యాయవాదిని ప్రశ్నించింది. ఈ కేసు విచారణకు స్వీకరించడంపై సీజేఐ బెంచ్ అయిష్టత వ్యక్తం చేసింది

## కేరళ మాజీ ముఖ్యమంత్రి అచ్యుతానందన్ కన్నుమూత

**-గత నెలలో ప్రైవేటు ఆసుపత్రిలో చేరిన అచ్యుతానందన్**

**-2006 నుండి 2011 వరకు కేరళ ముఖ్యమంత్రిగా పని చేసిన అచ్యుతానందన్**

**-2016 వరకు అసెంబ్లీకి ఎన్నికైన అచ్యుతానందన్**



కేరళ మాజీ ముఖ్యమంత్రి వీఎస్ అచ్యుతానందన్ కన్నుమూశారు. గత నెలలో గుండెపోటుతో ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చేరిన ఆయన ఆరోగ్య పరిస్థితి విషమించడంతో సోమవారం తుదిశ్వాస విడిచారు. ఆయన వయసు 101 సంవత్సరాలు.అచ్యుతానందన్ 2006 నుండి 2011 వరకు కేరళ ముఖ్యమంత్రిగా ఉన్నారు. వామపక్ష పార్టీలో చీలిక తర్వాత సీపీఎం వ్యవస్థాపకుల్లో అచ్యుతానందన్ ఒకరు. 1967 నుంచి 2016 వరకు కేరళ అసెంబ్లీకి ఎన్నికయ్యారు. మూడుసార్లు విపక్ష నేతగా ఉన్నారు.అచ్యుతానందన్ 1923 అక్టోబర్ 20న కేరళలోని అలప్పుజలో జన్మించారు. వెనుకబడిన నిరుపేద కుటుంబంలో ఆయన జన్మించారు. వివిధ ఫ్యాక్టరీల్లో పని చేస్తూ కార్మిక ఉద్యమంలోకి అడుగు పెట్టారు. స్వాతంత్ర్యానికి ముందు ట్రావెన్‌కోర్ రాష్ట్రంలో భూస్వాములపై పోరాటం చేసి జైలుకు వెళ్లిన సందర్భాలు ఉన్నాయి



## మన తెలుగు బిడ్డను ఉత్సాహపరుద్దాం

**: కోనేరు హంపి ఘనతపై సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ స్పందన**

**-ఫిడే మహిళల వరల్డ్ కప్ లో సెమీస్ చేరిన కోనేరు హంపి**

**-ఈ ఘనత సాధించిన తొలి భారత మహిళగా రికార్డు -హంపిపై ప్రశంసల వర్షం**

భారత గ్రాండ్‌మాస్టర్ కోనేరు హంపీ చెస్ ప్రపంచంలో చరిత్ర సృష్టించారు. ఫిడే మహిళల వరల్డ్ కప్ సెమీఫైనల్స్‌కు చేరుకున్న తొలి భారత మహిళగా ఆమె నిలిచారు. ఈ ఘనత సాధించిన హంపీపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ ప్రశంసల వర్షం కురిపించారు."మన తెలుగు కుమార్తె ప్రపంచ వేదికపై కాంతులు విరజిమ్ముతోంది. గ్రాండ్‌మాస్టర్ కోనేరు హంపీ ఫిడే వరల్డ్ కప్ సెమీఫైనల్స్‌కు చేరుకున్న తొలి భారత మహిళగా నిలిచినందుకు అభినందనలు. నీ ఘనత దేశవ్యాప్తంగా మమ్మల్ని గర్వించేలా చేస్తోంది. ఈ విజయం అసంఖ్యాకంగా ఇతరులకు స్ఫూర్తినిస్తోంది. చెస్ బోర్డుపై నీవు మరిన్ని ప్రభావవంతంగా రాణించాలని కోరుకుంటున్నాం అమ్మా!"... అంటూ ఏపీ సీఎం చంద్రబాబు ఆకాంక్షించారు"భారత చెస్‌కు చారిత్రక మైలురాయి! గ్రాండ్‌మాస్టర్ కోనేరు హంపీ ఫిడే మహిళల వరల్డ్ కప్ సెమీఫైనల్స్‌కు చేరుకున్న తొలి భారత మహిళగా నిలిచినందుకు హృదయపూర్వక అభినందనలు! ఐఎం యుక్సిన్ సాంగ్‌పై ఆమె ప్రదర్శించిన అద్భుతమైన కౌంటర్ అటాకింగ్ ఆటతీరు ఆమె ఓర్పు, నైపుణ్యం, వ్యూహాత్మక పటిమను చాటింది. ఇది కేవలం వ్యక్తిగత విజయం మాత్రమే కాదు, భారత చెస్‌కు గర్వకారణం మరియు దేశవ్యాప్తంగా యువ ఆటగాళ్లకు స్ఫూర్తి ప్రదాత. సెమీఫైనల్స్‌లో ఆమె మరింత రాణించి, టైటిల్‌ను సొంతం చేసుకోవాలని శుభాకాంక్షలు!"... అంటూ మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు.



## గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి దేశంలోనే అతిపెద్ద ఎకో సిస్టం

అమరావతి: గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ అమరావతి డిక్లరేషన్‌ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విడుదల చేశారు. 2030 నాటికి ఏపీని గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా మార్చేందుకు అవసరమైన కార్యాచరణ ప్రకటిస్తూ డిక్లరేషన్ ప్రకటించారు. ఇటీవల అమరావతిలో జరిగిన రెండ్రోజుల గ్రీన్ హైడ్రోజన్ సమ్మిట్‌లో చర్చించిన అంశాల ఆధారంగా కూటమి ప్రభుత్వం ఈ డిక్లరేషన్ ప్రకటించింది. అమరావతిలో ఏడు సెషన్స్‌గా జరిగిన ఈ సమ్మిట్‌లో గ్రీన్ హైడ్రోజన్ కంపెనీల సీఈఓలు, సీఓఓలు, ఎండీలు సహా 600 మంది నిపుణులు పాల్గొన్నారు. గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి సంబంధించి ప్రయోగాలు, సాంకేతికత, పెట్టుబడులపై చర్చలు జరిగాయి.

భారత్‌లో స్వచ్ఛమైన ఇంధనాల ఉత్పత్తి, గ్రీన్ హైడ్రోజన్ మాన్యుఫ్యాక్చరింగ్‌కు విధివిధానాలు రూపొందించేలా ఈ డిక్లరేషన్ ప్రకటించారు. రాష్ట్రంలో గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి అనుకూల పరిస్థితులు కల్పించాలని కూటమి ప్రభుత్వం లక్ష్యంగా చేసుకుంది. గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి దేశంలోనే అతిపెద్ద ఎకో సిస్టంను రాష్ట్రంలో నెలకొల్పటమే డిక్లరేషన్ ముఖ్య ఉద్దేశ్యం. 2027 నాటికి 2 గిగావాట్లు, 2029కి 5 గిగావాట్ల ఎలక్ట్రోలైజర్ల తయారీ లక్ష్యంగా చేసుకుంది ఏపీ సర్కార్. 2029 నాటికి ఏడాదికి 1.5 మిలియన్ మెట్రిక్ టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి చేయాలని నిర్ణయించింది. అదే ఏడాది నాటికి కిలో హైడ్రోజన్ గ్యాస్ రూ.460 నుంచి రూ.160కి తగ్గించేలా కార్యాచరణ రూపొందించారు. 2029 నాటికి 25 గిగావాట్ల రెన్యువబుల్ ఎనర్జీ పంపిణీకీ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటు చేయాలని ప్రణాళిక చేశారు.

**ఇన్నోవేషన్‌కు ప్రోత్సాహం**

గ్రీన్ హైడ్రోజన్ రంగంలో పరిశోధనల కోసం ప్రభుత్వం రూ.500కోట్ల నిధులు వెచ్చించనున్నట్లు సీఎం చంద్రబాబు ప్రకటించారు. అలాగే ఈ రంగంలో ముందడుగు వేసే 50 స్టార్టప్‌లకు ప్రోత్సాహం కల్పించనున్నట్లు డిక్లరేషన్‌లో పేర్కొన్నారు.

**భవిష్యత్తు దిశగా అడుగులు**

ఈ డిక్లరేషన్ ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గ్లోబల్ గ్రీన్ ఎనర్జీ మ్యాప్‌పై ప్రత్యేక గుర్తింపు పొందే అవకాశముందని పరిశ్రమ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. దేశవ్యాప్తంగా గ్రీన్ హైడ్రోజన్ మాన్యుఫ్యాక్చరింగ్‌కు దారితీసే మోడల్ స్టేట్‌గా ఏపీని నిలిపేందుకు ఇది బలమైన అడుగని విశ్లేషకులు భావిస్తున్నారు.

## మిథున్ రెడ్డి మాస్టర్ మైండ్ అయితే... ప్రధాన లబ్ధిదారుడు జగనే:

**- యనమల**

**-ఏపీ లిక్కర్ స్కాంలో మిథున్ రెడ్డి అరెస్ట్**

**-రూ.3,500 కోట్లు దోచుకున్నారన్న యనమల**

**-రికవరీ చట్టం అమలు చేయాలని సూచన**



ఏపీ లిక్కర్ స్కాంలో వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి అరెస్టయిన నేపథ్యంలో టీడీపీ సీనియర్ నేత యనమల రామకృష్ణుడు స్పందించారు. ఈ లిక్కర్ స్కాంలో జగన్ రూ.3,500 కోట్లు దోచుకున్నాడని ఆరోపించారు. ఈ స్కాంలో మిథున్ రెడ్డి మాస్టర్ మైండ్ అయితే... జగన్ ప్రధాన లబ్ధిదారుడు అని యనమల స్పష్టం చేశారు. లిక్కర్ స్కాంలో దోచుకున్న సొమ్మును రాబట్టేందుకు రికవరీ చట్టాన్ని అమలు చేయాలని, లేదా మరో చట్టం తీసుకురావాలని అన్నారు. లిక్కర్ స్కాం కేసును కక్షపూరిత కేసు అని వైసీపీ నేతలు అంటున్నారని, నేరం నుంచి తప్పించుకునేందుకు వారు అలా అంటున్నారని విమర్శించారు. కుంభకోణాలకు పాల్పడిన వారిని ప్రజాకోర్టులోకి తీసుకురావాలని అన్నారు



## ప్రతిపక్షాల హక్కులను కాలరాస్తున్నారు

**-సభలో నాకు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వడం లేదు: రాహుల్ గాంధీ ధ్వజం**

**- ఎన్డీయే ప్రభుత్వం వారికి అనుకూలమైన విధానాలను సృష్టించుకుంటోందని మండిపాటు**

కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు సరిగా లేదని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. లోక్ సభలో ప్రతిపక్ష నేతనైన తనకు సభలో మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదని ఆయన మండిపడ్డారు. సభలో అధికార పక్ష సభ్యులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వంలోని మంత్రులకు మాట్లాడేందుకు అవకాశం ఇచ్చి... తనకు మాత్రం తమ అభిప్రాయాలను తెలియజేసే అవకాశం ఇవ్వడం లేదని అసహనం వ్యక్తం చేశారు. ప్రతిపక్ష నేతగా మాట్లాడే హక్కు తనకు ఉన్నప్పటికీ... మాట్లాడేందుకు తనకు అవకాశం ఇవ్వకపోవడం ప్రతిపక్షాల హక్కులను కాలరాయడమేనని రాహుల్ అన్నారు. లోక్ సభలో చర్చ ప్రారంభమైన వెంటనే ప్రధాని మోదీ వెళ్లిపోయారని తెలిపారు. ఎన్డీయే ప్రభుత్వం అన్ని విషయల్లో వారికి అనుకూలమైన కొత్త విధానాలను సృష్టించుకుంటోందని విమర్శించారు.పార్లమెంటు వర్షాకాల సమావేశాలు ఈరోజు ప్రారంభమయ్యాయి. ఆపరేషన్ సిందూర్ తో పాటు, పలు అంశాలపై చర్చకు పట్టుబడుతూ లోక్ సభలో విపక్ష పార్టీల సభ్యులు ఆందోళనకు దిగారు. విపక్ష పార్టీలు ఆందోళనను విరమించాలని లోక్ సభ స్పీకర్ పలుమార్లు విన్నవించినప్పటికీ వారు పట్టించుకోలేదు. దీంతో, స్పీకర్ సభను కాసేపు వాయిదా వేశారు

# పారిశుద్ధ పనులను వెంటనే చేపట్టాలి

## మాజీ ఎంపీపీ ఆంజనేయ రెడ్డి ఎంపీపీ సులోచన గుర్రప్ప

అక్షరవిజేత, రామకుప్పం:
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల లో పారిశుధ్యం లోపించి విద్యార్థులు అనేక సౌకర్యాలకు గురవుతున్నారని ప్రస్తుతం మరియు గతంలో ఈ ఏజెన్సీ ద్వారా చేపట్టిన టెండర్ దారుల నుండి రావాల్సిన బకాయిలు కార్మికులకు ఇప్పించి వారిపై చర్యలు పాట పారేశు దీపంలో వెంటనే చేపట్టాలని రామకుప్పం మండల ప్రజా ప్రతినిధులు డిమాండ్ చేశారు. సోమవారంవారు స్థానిక గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు రెండు రోజుల క్రితం గురుకుల పాఠశాలలో పారిశుద్ధ లోపంపై సోషల్ మీడియాలో వార్తలు రావడంతో విద్యార్థులు తీవ్ర అసౌకర్యానికి గురై ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకున్న ప్రజా ప్రతినిధులు ఈ విషయంపై కళాశాల ప్రిన్సిపాల్ నో అను కలిసి పరిసరాలను పరిశీలించారు గతంలో ఇక్కడ సెక్యూరిటీ మరియు శానిటేషన్ సిబ్బందిని నియమించిన ఏజెన్సీ వారు జీతాలు చెల్లించకపోవడంతోనే ఏ సిబ్బంది విధులకు హాజరుకావకపోవడంతో ఎక్కడి చెత్త అక్కడ పేరుకు పై విద్యార్థులు ఇబ్బందులు పడ్డారని ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రిన్సిపల్ చెత్తను తొలగించేందుకు తాత్కాలికంగా పలువురు కార్మికులను నియమించుకున్నట్లు వెంటనే పారిశుద్ధ పనులను చేపట్టి స్వచ్ఛమైన వాతావరణాన్ని నెలకొల్పేందుకు కృషి చేస్తామని ఆయన ప్రజాప్రతినిధులకు హామీ ఇచ్చారు గతంలో ఈ పాఠశాల లో తాత్కాలిక సిబ్బందిని నియమించి వారికి జీతాలు చెల్లించకపోవడంతో తరచూ లాంటి సంఘటనలు జరుగుతున్నాయని వీటిపై జిల్లా అధికార యంత్రాంగం దృష్టి సారించాలని నేతలు జిల్లా అధికారులను ఫోన్ ద్వారా కోరారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ సులోచనకురప్ప మాజీ ఎంపీపీ ఆంజనేయ రెడ్డి వైస్ ఎంపీపీ వెంకట్రామ గౌడ కడ అడ్వైసింగ్ కమిటీ సభ్యుడు రఘు, చిత్తూరు జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు ప్రకాష్ మాదిగ, మాజీ ఎంపీటీసీలు అలివేలు శ్రీనివాసులు, జి



శ్రీనివాసులు, పంచాయతీ పార్టీ అధ్యక్షుడు విజయ్ కుమార్ రెడ్డి, నీటి సంఘం అధ్యక్షుడు పద్మనాభరెడ్డి, ఎస్ఎంసి చైర్మన్ సుబ్బన్న, స్థానిక ఎమ్మార్పీఎస్ నేతలు వెంకటేష్ రాఘవేంద్ర గోవిందప్ప కళాశాల ప్రిన్సిపాల్ రజిని కుమార్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ రమణ తదితరులు పాల్గొన్నారు.



## మంత్రాలయం లో విద్యార్థులకు పదివేల రూపాయలు విలువైనటువంటి ఫుట్బాల్ షూస్ పంపిణీ

అక్షర విజేత మంత్రాలయం
ఈరోజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో మంత్రాలయం ఎస్సై శివాంజల్ మరియు మంత్రాలయం టిడిపి నాయకులు వరదరాజుల. చేతుల మీదుగా విద్యార్థులకు ఫుట్బాల్ షూస్ పంపిణీ చేయడం జరిగింది, ఎస్సై శివాంజల్ మాట్లాడుతూ క్రీడలలో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలి అని తెలపడం జరిగింది, టిడిపి మండల నాయకులు వరదరాజులు మాట్లాడుతూ మేము ముందు ముందు మరిన్ని సేవలు మీకు చేస్తాము కష్టపడి బాగా ఆటలాడి మంత్రాలయం కు పేరు తీసుకురావాలని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విటోబా రావు, చంద్రశేఖర్, గోపాల్, పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు, రవీంద్ర, నరసింహ రాజు పాల్గొనడం జరిగింది

# పేకాట స్థావరంపై దాడి

### తొమ్మిది మందిని అరెస్టు చేసి, వారి వద్ద నుంచి 1,43,630/- రూపాయల

### నగదును స్వాదీనం చేసుకున్న భీమవరం వన్ టౌన్ పోలీసులు

అక్షరవిజేత ,భీమవరం:
పశ్చిమ గోదావరి జిల్లాలో అసాంఘిక కార్యకలాపాలను పూర్తిగా నిర్మూలించాలనే సంకల్పంతో జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి, ఐపీఎస్., జారీ చేసిన కఠిన ఆదేశాల మేరకు, భీమవరం డీఎస్పీ ఆర్. జయసూర్య పర్యవేక్షణలో, భీమవరం వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఎం. నాగరాజు మరియు ఎస్సై బి.వై. కిరణ్ కుమార్ నేతృత్వంలోని ప్రత్యేక బృందాలు అక్రమ పేకాట స్థావరాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశాయి. ఈ క్రమంలో, జూలై 20, ఆదివారం నాడు భీమవరం పట్టణంలోని ఇండస్ట్రియల్ ఏరియా, ఫ్లాట్ నంబర్ – 49లో కొందరు వ్యక్తులు అక్రమంగా గుమికూడి పేకాట ఆడుతున్నారనే నిఘా వర్గాల పక్కా సమాచారం మేరకు పోలీసులు ఆకస్మికంగా దాడి చేశారు. ఈ దాడిలో పేకాట ఆడుతున్న తొమ్మిది మందిని అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుండి రూ. 1,43,630/- నగదును స్వాధీనం చేసుకు న్నారు. అరెస్ట్ అయిన తొమ్మిది మంది వ్యక్తులపై భీమవరం వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నంబర్: 170/2025, %ఖ/ం 3 ఽ% 4 ఆఫ్ ఏపీ గేమింగ్ యాక్ట్ కింద కేసు నమోదు చేయబడింది. ఈ సందర్భంగా, భీమవరం వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఎం. నాగరాజు మాట్లాడుతూ, జూద క్రీడలు సమాజానికి హానికరం అని, ఇవి ఆర్థికంగా, సామాజికంగా నష్టాలను కలిగిస్తాయని హెచ్చరించారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి తనిఖీలు విస్తృతంగా కొనసాగుతాయని, ప్రజలు ఇటువంటి అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



## సమస్యలను పరిష్కారం చేయాలని ఐసిడిఎస్ సీనియర్ అసిస్టెంట్ భాగ్యలక్ష్మి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది

అక్షర విజేత మంత్రాలయం
అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఈరోజు అన్ని ప్రాజెక్టు కార్యాలయాల ముందు అంగన్వాడి వర్కర్స్ ధర్నా చేయడం జరిగింది. మంత్రాలయం ప్రాజెక్ట్ ఆఫీసు ముందు అంగన్వాడి వర్కర్స్ భారీ ఎత్తున ధర్నా చేయడం జరిగింది, ఎఫ్ ఆర్ ఎస్ యాప్ ను రద్దు చేయాలని గతంలో లాగే లబ్ధిదారులకు సంతకాలు పెట్టి సరుకులు పంపిణీ చేయాలని గ్రామాలలో నెట్వర్క్ అందక అంగన్వాడి టీచర్స్ చాలా ఇబ్బందులు పడుతున్నారు అలాగే ఫైవ్ జి నెట్వర్క్ ఉండే మొబైల్ లను సప్లై చేయాలని, అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలని కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటమ్మ అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రాలయం ప్రాజెక్ట్ ప్రధాన కార్యదర్శి ఎప్సిబా, కార్యదర్శులు విశాలాక్షి, భీమేశ్వరి,లుసమ్మ ,వరలక్ష్మి, సుజాత, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.




## తాళాలు పగల కొట్టి బంగారం వెండి ఆభరణాలు దోచుకెళ్లారు...

అక్షర విజేత ఎడ్లపాడు
యడ్లపాడు మండల పరిధిలోని మైదవోలు గ్రామానికి చెందిన బండారు వరలక్ష్మి జూలై 13తేదీన తన కుమారుల వద్దకు వెళ్లేందుకు హైదరాబాద్‌కు వెళ్లారు. వెళ్లే సమయంలో ఇంటికి తాళం వేసి వెళ్లారు. అనంతరంజూలై 19. తేదీన,పక్కింటి వారు ఇంటి డోర్లు తెరిచి ఉన్నట్టు సమాచారం అందించగా,ఆమె వెంటనే హైదరాబాద్ నుండి బయలుదేరి వచ్చి పరిశీలించగా,ఇంటి తలుపులు పగలగొట్టి కనిపించి,బీరువా పగలగొట్టి అందులో ఉన్న 4 గ్రాముల బంగారు ఆభరణాలు,40 గ్రాముల వెండి ఆభరణాలు మరియు 30 వేల నగదు దొంగిలించబడి ఉన్నట్లు గుర్తించారు. ఈ విషయమై తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా వారు వచ్చి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై వెంటనే స్పందించిన ఎస్సై శివరామకృష్ణ ఎడ్లపాడు పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేయడం జరిగినది అని ప్రాథమిక ఆధార సేకరించి కేసు దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.



## రత్నాల చెరువు సమస్యలను పరిష్కరించాలి



అక్షర విజేత మంగళగిరి:
మంగళగిరి పరిధిలోని రత్నాల చెరువులోని శ్రామిక నగర్ భవన ఋషి గుడి ప్రాంతాలలో గత రాత్రి కురిసిన భారీ వర్షాలకు రోడ్లు పై నీరు నిలిచిపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని సిపిఐ పట్టణ కార్యదర్శి అన్నవర ప్రభాకర్ అన్నారు. సోమవారం వర్షపు నీరు నిలవ ఉన్న ప్రాంతాలను సందర్శించి సమస్య పరిష్కరించే విధంగా సంబంధిత అధికారులతో చర్చిస్తామని స్థానికులకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సిపిఐ పట్టణ కార్యదర్శి అన్నవరపు ప్రభాకర్, పట్టణ సహాయ కార్యదర్శి నందం బ్రహ్మేశ్వరరావు, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని సత్యనారాయణ లు మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా రత్నాల చెరువులో భారీ వర్షాలకు వర్షపు నీరు నివాస గృహాలలోకి చేరడం వలన స్థానిక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని సంబంధిత అధికారులు సత్వరమే తగు చర్యలు చేపట్టి వారి సమస్యను శాశ్వత పరిష్కారం చూపాలని వారు కోరారు. ఆ ప్రాంతంలో కాంట్రాక్టర్లు మూడు దఫాలుగా రోడ్ల నిర్మాణ పనులు ఎత్తుపల్లాలుగా వేయటం వలన వర్షాలకు వర్షం నీరు పారుదల లేక నివాస గృహాలలోకి వెళ్తుందని వారు తెలిపారు. ఆ ప్రాంత వాసులకు డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేకపోవడం మరొక కారణం అవుతుందని వారు అన్నారు. డ్రైనేజీ వ్యవస్థ నిర్మించి నివాసగృహాలలోకి వర్షపు నీరు వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని, సరైన వసతులు లేక ఇబ్బందులు పడుతున్న ఆ ప్రాంతంలోని ప్రజలకు అవసరమైన తాగునీరు డ్రైనేజ్ వంటి మౌలిక సదుపాయాలు కల్పించే విధంగా సచివాలయ సిబ్బంది, మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రత్నాల చెరువు శాఖ కార్యదర్శి ఆకురాతి శ్రీనివాసరావు, సిపిఐ నాయకులు కార్యకర్తలు, స్థానిక ప్రజలు తదితరులు ఉన్నారు.

## జిల్లావ్యాప్తంగా ఉన్న రౌడీ షీటర్లకు, సస్పెక్ట్ షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించిన పశ్చిమ గోదావరి జిల్లా పోలీసు అధికారులు

**-నేర ప్రవృత్తికి స్వస్తి చెప్పి, సత్ప్రవర్తనతో జీవించాలని మార్గదర్శనం...**

**.ప్రజాశాంతికి భంగం కలిగిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీ.........**



అక్షరవిజేత ,భీమవరం:
పశ్చిమగోదావరి జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి , ఐపీఎస్., ఆదేశాల మేరకు జిల్లాలో నేరనియంత్రణ , శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా నేడు జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలో నివసిస్తున్న హిస్టరీ షీట్లు కలిగిన వ్యక్తులను (రౌడీ షీటర్లకు ,నేరచరిత్ర గల వారికి ,చెడు నడత కలిగిన వ్యక్తులకు) సంబంధిత పోలీసు అధికారులు స్టేషనుకు పిలిచి, సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని కౌన్సెలింగ్ ఇచ్చారు. వారు ప్రస్తుతం జీవిస్తున్న విధానం, జీవనో పాధికి చేస్తున్న వృత్తులపై ఆరా తీశారు. నిరంతరం మీ కదలిక లపై నిఘా ఉంచడం జరుగు తుందని పోలీసుల మాటలను వినకుండా చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే కఠిన చర్యలు తప్పవని, అవసరమైతే పీడీ యాక్ట్ నమోదు నమోదు చేసి జైలుకు పంపించడం జరుగు తుందని పోలీస్ అధికారులు హెచ్చ రించారు. ఈ కార్యక్రమం లో జిల్లా వ్యాప్తంగా ఉన్న ఇన్స్పెక్టర్లు, ఎస్సైలు మరియు సిబ్బంది పాల్గొన్నారు



# నారాయణ ఇ టెక్నో స్కూల్లో అంతర్జాతీయ చదరంగ దినోత్సవం

అక్షర విజేత చిలకలూరిపేట
స్థానిక చిలకలూరిపేట నారాయణ ఇ టెక్నో స్కూల్ అంతర్జాతీయ చదరంగ దినోత్సవం నిర్వహించారు ఈ సందర్భంగా అసెంబ్లీ కార్యక్రమంలో చదరంగం యొక్క ప్రాముఖ్యత తెలియజేశారు ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులను దీవించి చెస్ గురించి చదరంగం 1924 ఇయర్ జూలై20 అంతర్జాతీయ చదరంగం జరుపుకోవాలని చరిత్రలో అత్యంత పురాతనమైనది గేమ మరియు ఈరోజును అంతర్జాతీయ చెస్ దినోత్సవం గా యునెస్కో ప్రతిపాదించింది దీనిని 178 దేశాలు జరుపుకోవాలని 2019లో ఐక్యరాజ్య సమితి గుర్తింపు పొందింది ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ శేషగిరిరావు మానసిక మానసికమైన ఆరోగ్యం కలుగుతుంది అలాగే చిన్నపిల్లలలో జ్ఞాపక శక్తిని పెంచుతుంది మెదడుకు మేత అనేది అక్షర సత్యం తెస్తుంది చదరంగం తెలియజేశారు మధ్య సమానత్వం పరిష్కారం గౌరవం మరియు అవగాహనను ప్రోత్సహిస్తుంది చదరంగంలో అంతర్జాతీయ క్రీడాకారులు విశ్వనాథ ఆనంద్ కోనేరు హంపి లాంటివారు ఆదర్శంగా తీసుకోవాలి ఈ సందర్భంగా చదరంగా పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపాల్, శేషగిరిరావు వ్యాయామ ఉపాధ్యాయులు బి కృపారావు ఎఓ ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు



# గత పాలకులు రైతుల్ని ఇబ్బందిపెట్టి... ప్రశాంతమైన పల్లెల్లో ఫ్యాక్షన్ రాజకీయాలు చేశారు.

**- తమ ఉత్పత్తుల్ని అమ్ముకోనివ్వకుండా రైతుల్ని వేధించినవారు..ఇప్పుడు వారి గురించి మాట్లాడటం సిగ్గుచేటు. : ప్రత్తిపాటి**

**- వైసీపీ అరాచకపాలనకు విసుగుచెందే ప్రజలు భారీమెజారిటీతో కూటమిపార్టీల్ని గెలిపించారు : ప్రత్తిపాటి.**







అక్షర విజేత మల్లాయపాలెం, బుక్కాపురం, ఎండుగుంపాలెం

రైతులు తమ ఉత్పత్తులు అమ్ముకోనివ్వకుండా చేసిన వారు.. ఇప్పుడు రైతుక్షేమం గురించి మాట్లాడటం సిగ్గుచేటని, గతపాలకులు చేసిన అరాచకాలు, విధ్వంసం, దుర్మార్గపాలనకు విసిగిపోయే ప్రజలు గతఎన్నికల్లో వారికి సరైన బుద్ధిచెప్పారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. దాదాపు 60 నియోజకవర్గాల్లో ఎన్నడూ రానంత మెజారిటీ గత ఎన్నికల్లో కూటమిపార్టీలకు రావడానికి కారణం గత ప్రభుత్వ తప్పుడు విధానాలేనని ప్రత్తిపాటి స్పష్టంచేశారు.

సుపరిపాలనలో తొలి అడుగు : ఇంటింటికీ తెలుగుదేశంలో భాగంగా నాదెండ్ల మండలం మల్లాయపాలెం, బుక్కాపురం, ఎండుగుంపాలెం గ్రామాల్లో జోరువానలోనూ ప్రత్తిపాటి ప్రభుత్వ పథకాలపై ప్రచారం నిర్వహించారు. ప్రజల గడపతట్టి.. వారితో మాట్లాడుతూ, వారి ఆలోచనలు, అభిప్రాయాలు తెలుసుకున్నారు.

వైసీపీపాలనపై విసుగు చెందే ప్రజలు కూటమిపార్టీలను గెలిపించారు

నియోజకవర్గంలో సుబాబుల్ రైతుల్ని గతపాలకులు ఎన్నో ఇబ్బందులు పెట్టారన్న ప్రత్తిపాటి, ప్రశాంతమైన గ్రామాల్లో ఫ్యాక్షన్ రాజకీయాలు చేశారన్నారు. రైతుల కష్టాలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లానని, అసెంబ్లీలో పొగాకు, మిర్చి రైతుల సమస్యలపై మాట్లాడానని ప్రత్తిపాటి చెప్పారు. వైసీపీ పాలనపై తీవ్ర విసుగు చెందే, స్వాతంత్ర్యం వచ్చాక ప్రజలు ఎన్నడూ లేనంత మెజారిటీతో కూటమిపార్టీల అభ్యర్థుల్ని గెలిపించారన్నారు. ఎండుగుంపాలెం గ్రామంలో నెలకు పింఛన్లకే రూ.14లక్షలు ప్రభుత్వం చెల్లిస్తోందన్నారు. రూ.17లక్షలవరకు తల్లికి వందనం సాయం అందించారన్నారు. త్వరలోనే మరెన్నో పథకాలు అమలుచేయడానికి ముఖ్యమంత్రి, యంత్రాంగం తీవ్రంగా శ్రమిస్తున్నారని ప్రత్తిపాటి తెలిపారు సాగునీటి సంఘాల ఛైర్మన్ గా ఎన్నికైన రామారావుని గ్రామస్తుల సమక్షంలో ప్రత్తిపాటి అభినందించారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, టీడీపీ నాయకులు నెల్లూరి సదాశివరావు, బండారుపల్లి సత్యనారాయణ, జవ్వాజి మధన్ మోహన్, నల్లమోతు హరిబాబు, కందుల రమణ, గంగా శ్రీనివాసరావు, గట్టినేని రమేష్, గట్టినేని సుమంత్, సింగయ్య, జయప్రసాద్, రాయన్న, ఇన్నయ్య, రాజు, అజితా, కళ్ళం రామారావు, గెరా అశోక్, సుభాని, సుజాతరావు, నాగబాబు, గట్టినేని విజయ్ సాయి, గ్రామ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు గంజాయి, డ్రగ్స్, మాదకద్రవ్యాల వ్యతిరేకంగా ప్రాతూరులో ర్యాలీ

## - యువత డ్రగ్స్ వినియోగానికి దూరంగా ఉండాలి
## - మాదకద్రవ్యాల అలవాటుతో భవిష్యత్తు నాశనం అవుతుంది
## -మాదకద్రవ్యాల నివారణకు యువత కృషి చేయాలి
## -తాడేపల్లి సీఐ వీరేంద్రబాబు

అక్షర విజేత మంగళగిరి:

డ్రగ్స్, గంజాయి మాదకద్రవ్యాల అలవాటుతో భవిష్యత్ నాశనమ వుతుందని, మాదకద్రవ్యాల నివారణకు సమష్టిగా కృషి చేయాలని తాడేపల్లి సిఐ వీరేంద్రబాబు అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు సోమవారం

మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ పరిధిలోని ప్రాతూరులోని టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు అరవపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రభుత్వం స్కూల్, గుడ్ న్యూస్ స్కూల్ విద్యార్థులతో కలసి గంజాయి డ్రగ్స్ మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రాతూరులో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ ప్రాతూరు లోని ప్రతి బజారు వెలుతూ అవగాహన కల్పించారు అనంతరం ప్రాతూరు రోడ్డు నుంచి కుంచనపల్లి అండర్ పాస్ జాతీయ రహదారి వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ వీరేంద్రబాబు మాట్లాడుతూ మాదకద్రవ్యాల అలవాటుతో భవిష్యత్ నాశనమ వుతుందని, మాదకద్రవ్యాల నివారణకు సమష్టిగా కృషి చేయాలని అన్నారు.గంజాయి, డ్రక్స్ ఇతర మాదకద్రవ్యాల వినియోగం వల్ల యువత భవిష్యత్ నాశనమవుతుందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ఎంతో గొప్పవాళ్ళను చేయాలనే ఆశతో ఉంటే కొంత మంది యువత డ్రగ్స్కుఅలవాటుపడుతున్నారన్నారు. ప్రతి ఒక్కరు మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాటం. చేయాలన్నారు. డ్రగ్స్ సరఫరా చేసేవారి ఆట కట్టించడానికి పోలీస్ సిబ్బంది సిద్ధంగా ఉన్నామని, అన్నారు.టీడీపీ తాడేపల్లి తాడేపల్లి మండల అధ్యక్షులు దాసరి కృష్ణ మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగంతో పిల్లల భవిష్యత్ అంధకారంగా మారు తుందని, వాటికి దూరంగా ఉండాలని అన్నారు. టీడీపీ గ్రామ పార్టీ అధ్యక్షులు అరవపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ మాదకద్రవ్యాలు యువత జీవితాలను నాశనం చేస్తాయని, వాటిని దరిచేరనీయవద్దని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎస్ ఐ లు ప్రతాప్ కుమార్, షేక్ ఖాజావలి,కూటమి నాయకులు పాటిబండ్ల నరసింహారావు,సంకూరి బ్రిడ్జి రాజు,పాటిబండ్ల వంశీ, గురపు రమేష్. పాటిబండ్ల రాము, ఆలపాటి సాంబశివరావు, ప్రాతురు బాబురావు, ప్రాతురు విద్య సాగర్,సంకూరి నాని, ప్రాతురు జోషి, ప్రాతురు కోటేశ్వరరావు, సంకూరి దిబయ్య, ప్రాతురు శ్యామ్, చౌక్కా మధు, చౌక్కా మధు, చౌక్కా సునీల్, బండ్ల





శేఖర్, బండ్ల రాజీవ్, కలిపాక శివకుమార్, బొక్క కోటి,ప్రాతురు సురేష్, కలిపాక నాని, సతీష్, నరేంద్ర, ఆనంద్, దిలీప్, చౌక్కా గోవర్ధన్, కోపూరి రామారావు, ప్రాతూరు సుధారాణి, హేమలత, స్కూల్ పిల్లలు, చౌక్కా మోహన్ రావు, బట్టు మోహనరావు, ప్రాతూరు చిట్టి, ప్రాతూరు మరియమ్మ, ప్రాతూరు మల్లేశ్వరి, గుడ్ న్యూస్ స్కూల్ పిల్లలు, అంగన్వాడీ టీచర్స్, స్వచ్ఛాలయం స్టాఫ్, మహిళలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# వెస్ట్ గోదావరి బాడీ బిల్డింగ్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక....

**-గౌరవఅధ్యక్ష,కార్య దర్శులుగా వినోద్, రవి శంకర్, ఫణి ఎన్నిక....**

లిఅక్షరవిజేత ,భీమవరం :

వెస్ట్ గోదావరి బాడీ బిల్డింగ్ అసోసియేషన్ నూతన కమిటీ సభ్యులను సోమవారం భీమవరంలో జరిగిన కమిటీ సమావేశంలో ఎన్నుకున్నారు.

జిల్లా గౌరవాధ్యక్షులు కలిదిండి వినోద్ వర్మ, జిల్లా అధ్యక్షులు కఠారి రవి శంకర్, కార్యదర్శి వలవల ఫణి కుమార్, వైస్ ప్రెసిడెంట్ వాడపల్లి శ్రీనివాస్ రాజు లను ఎన్నుకున్నారు. వారితోపాటు కన్వీనర్ కొప్పురావూరి షణ్ముక్ కుమార్, ట్రెజరర్ మడ్డు వాసు, జాయింట్ సెక్రటరీ ముత్యాల గణపతి, ఆర్గనైజింగ్ సెక్రటరీ కేతల ప్రకాష్, జడ్జిస్ కమిటీ చైర్మన్ పత్తి సురేష్, కమిటీ ప్రెసిడెంట్ సంగవరపు గోవర్ధన్ కుమార్, కార్యదర్శి రెడ్డి రవిరాజా, కాంపిటీషన్ సెక్రటరీ గవర అనిల్, కో ఆర్డినేటర్ కమిటీ సెక్రటరీ వెంకటేశ్వరరావు, ఈసీ మెంబర్స్ మరం రాధాకృష్ణ, యాడ్ల ఉపేంద్ర, ఆకుల సురేష్ లను ఎన్నుకున్నారు.

అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ

ది ఆంధ్రా బాడీ బిల్డింగ్ అసోసియేషన్ కు అనుసంధానమైన కమిటీ ఇది అని, ఈ అసోసియేషన్ ద్వారా రానున్న రోజుల్లో ఏడాదిలో నాలుగు జోనల్ స్థాయి పోటీలను, రాష్ట్రస్థాయి పోటీలను నిర్వహిస్తామని అన్నారు.






# భీమవరంలో 5వ జిల్లాస్థాయి యోగాసన పోటీలు....

**-10 కేటగిరిలో పోటీలు.. విజేతలు రాష్ట్రస్థాయి యోగాసన పోటీలకు ఎంపిక..**

**విజేతలకు బహుమతులు అందించిన కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ....**



అక్షరవిజేత ,భీమవరం

యోగా సాధన వల్ల శారీరక దృఢత్వంతోపాటు మానసిక ప్రశాంతత కలుగుతుందని, ప్రతి ఒక్కరూ యోగాను ఒక దిన చర్యగా చేసుకోవాలని కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ అన్నారు. భీమవరం బైపాస్ రోడ్డులో ఆంధ్రప్రదేశ్ యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం 5వ జిల్లాస్థాయి యోగాసన పోటీలను నిర్వహించారు. ఈ పోటీలకు జిల్లా నలుమూలల నుంచి 150 మంది పాల్గొన్నగా వారికి 10 కేటగిరిలో పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారంతా త్వరలో విజయవాడ లో జరిగే రాష్ట్రస్థాయి యోగాసన పోటీలకు అర్హత సాధించారని అసోసియేషన్ అధ్యక్షులు ఎ రాధిక తెలిపారు. జిల్లా స్థాయిలో విజేతలుగా నిలిచిన వారికి కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ ప్రశంసా పత్రాలను అందించారు. కార్య క్రమంలో కంతేటి వెంకటరాజు, వబిలిశెట్టి శ్రీవెంకటేశ్వర్లు, కలిదిండి రామకృష్ణ, ఉప్పలపాటి వెంకటేశ్వర రాజు, కే చంద్ర రావు, రామచంద్ర రెడ్డి, సిహెచ్ భవానీ, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు నాణ్యమైన మందులను అందించాలి....

**- సమాజానికి ఔషధ నిపుణులు భాగస్వాములు కావాలి .. ఎమ్మెల్యే అంజిబాబు....**








అక్షరవిజేత ,భీమవరం :

సమాజం ఆరోగ్యంగా ఉండాలంటే మెడికల్ షాపుల్లో (ఔషద నిపుణులు) ఫార్మాసిస్ట్ లు ప్రజలకు నాణ్యమైన మందులను అందించాలని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజి బాబు) అన్నారు. భీమవరం జోన్ కెమిస్ట్ అండ్ డ్రగిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో యాంటీ బయాటిక్స్, నార్కోటిక్స్, డ్రగ్స్ అవగాహనా సదస్సును సోమవారం భీమవరం ఆనంద్ ఇన్ లో నిర్వహించారు. ఎమ్మెల్యే అంజిబాబు జ్యోతి ప్రజ్వలన చేసి మాట్లాడుతూ ప్రతిఒక్కరూ ఆరోగ్యవంతమైన జీవన విధానాన్ని అలవచుకోవాలని, తద్వారా సమాజం ఆరోగ్యంగా ఉంటుందన్నారు. నాణ్యత గల మందులను ఇవ్వడం వల్ల రోగుల జీవితం ఆధారపడి ఉంటుందని, అటువంటి మందులను ఇవ్వడానికి మెడికల్ షాపుల్లో ఔషద నిపుణులు అహర్నిశలూ సమయం వెచ్చిస్తున్నార న్నారు. జిల్లా ఔషధ నియంత్రణా అధికారి భీమవరం డ్రగ్ ఇన్స్పెక్టర్, జంగారెడ్డిగూడెం డ్రగ్ ఇన్స్పెక్టర్ అబిద్ అలీ షేక్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న మెడికల్ షాపుల్లో ఔషద నిపుణులు అర్ధరాత్రి తలుపు కొడితే సేవలు అందించేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ లైసెన్సింగ్ అథారిటీ (ఏలూరు) డిబిఎమ్ చక్రవర్తి, డా సందీప్ వర్మ, డా సుంకర నరసవాణి తదితరులు పాల్గొన్నారు



# జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో "ప్రజా సమ స్యలపరిష్కారవేదిక" (పి.జి.ఆర్.ఎస్) కార్యక్రమాన్ని నిర్వహించిన జిల్లా ఎస్పీ శ్రీ అద్నాన్ నయీం అస్మి , ఐపీఎస్....

**-ప్రజా సమస్యలపై త్వరిత గతిన స్పందించి, నిర్ణీత గడువులోగా చట్ట పరిధిలో శాశ్వత పరిష్కారం చూపాలని జిల్లా పోలీసు అధికారులు ఆదేశాలు జారీ.........**

**-నేటి పోలీసు "పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం" కార్యక్రమంలో 10 అర్జీల స్వీకరణ.......**

అక్షరవిజేత ,భీమవరం:

ప్రజా ఫిర్యాదులు పరిష్కా రానికి మొదటి ప్రాధాన్యత ఇస్తూ మరల మరల అర్జీలు పునరావృతం కాకుండా నిర్ణీత గడువులోగా చట్ట పరిధిలో శాశ్వత పరిష్కారం చూపాలని జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి , ఐపీఎస్., పోలీస్ అధికారులను ఆదేశించారు. జూలై 21 న సోమవారం నాడు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ నిర్వహించారు. వివిధ రకాల సమస్యలతో వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను ఎస్పీ స్వయంగా స్వీకరించి వారి సమస్యలను విని, సానుకూలంగా స్పందించి, వారి సమస్యలపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కారం అందిస్తామని భరోసా ఇచ్చారు.సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్లో మాట్లాడి అర్జీదారుల సమస్యలను చట్ట పరిధిలో విచారించి నిర్ణిత గడువులోగా పరిష్కారం చూపాలన్నారు. వివిధ సమస్యలతో పోలీస్ కార్యాలయాలకు వచ్చే బాధితులకు భరోసాగా పోలీస్ శాఖ ఉండాలన్నారు. అర్జీలు మరల మరల పునరావృతం కాకుండా పూర్తి స్థాయిలో విచారించి శాశ్వతంగా పరిష్కారం చూపాలని ఎస్పీ పోలీస్ అధికారులను ఆదేశించారు. ఈరోజు నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో కుటుంబ కలహాలు, సైబర్ మోసాలు, భర్త/అత్తారింటి వేధింపులు,భూ-ఆస్థి వివాదాలు, నకిలీ పత్రాలు, అధిక వడ్డీలు, ఆన్లైన్ మోసం,ప్రేమ పేరుతో మోసం,



ఆస్థి తగాదాలు,ఇతర పలు సమస్యలపై మొత్తం 10 అర్జీల ను ఎస్పీ స్వీకరించారు.ఈ కార్యక్రమం లో జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) వి. భీమారావు ,జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ వి.పుల్లా రావు , డి.సి.ఆర్.బి ఇన్స్పెక్టర్ దేశంశెట్టి వెంకటేశ్వరరావు మరియు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# చెత్త సేకరణకు రెండు ఆటోలు అందజేత....

అక్షరవిజేత ,భీమవరం :

భీమవరం ఎస్ఆర్ కేఆర్ ఇంజనీరింగ్ కళాశాల వ్యవస్థాపకులు స్వర్గీయ సాగి



రామకృష్ణంరాజు 92వ జయంతిని పురస్కరించుకొని కళాశాల యాజమాన్యం చిన అమిరం గ్రామ పంచాయతీకి చెత్త సేకరణకుగాను రెండు ఆటోలను శనివారం అందించారు. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు, కళాశాల యాజమాన్యం స్వర్గీయ సాగి రామకృష్ణంరాజు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రామకృష్ణంరాజు నాగార్జున సాగర్ ప్రాజెక్టు నిర్మాణంలో కాంట్రాక్టర్ గా పని చేశారని, ఆయన అందించిన సేవలకుగాను అప్పటి ప్రధానమంత్రి స్వర్గీయ ఇందిరాగాంధీ మెటల్ కింగ్ అవార్డు కూడా ప్రధానం చేసిందన్నారు. అటువంటి మహనీయుడు ఆశయంతో స్థాపించిన కళాశాల విద్యా ప్రగతికే కాకుండా సామాజిక సేవా కార్యక్రమాలు కూడా అత్యధిక ప్రాధాన్యత ఇవ్వటం పట్ల వారు సంతోషం వ్యక్తం చేశారు. ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యం ఇదే స్ఫూర్తితో సమాజానికి సేవలు అందిం చాలని సూచించారు కళాశాల సెక్రటరీ సాగి రామకృష్ణ నిషాంత వర్మ ఆటో తాళాలను ఎమ్మెల్యే, కలెక్టర్ కు అందించారు. వారు వాటిని భీమవరం రూరల్ ఎంపీడీవో ఎం గంగాధర్



రావు చేతికి అందించారు. కళాశాల ప్రాంగణంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని కలెక్టర్ ప్రారంభించారు. కళాశాల ఉపాధ్యక్షులు ఎస్వి రంగరాజు, కళాశాల డైరెక్టర్ డా ఎం జగపతిరాజు, ప్రిన్సిపల్ డా కెవి మురళీకృష్ణంరాజు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సిహెచ్ దిలీప్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.



# ఆధ్యాత్మిక చింతనతోనే దైవ భక్తి....

**మావుళ్ళమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలను ప్రారంభించిన ఎమ్మెల్యే అంజిబాబు....**



అక్షరవిజేత ,భీమవరం :

భీమవరం 39వ వార్డులో శ్రీమావుళ్ళమ్మ కనకదుర్గ అమ్మవార్ల 45వ జాతర మహోత్సవాన్ని ఆదివారం రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) ప్రారంభించారు. ఆషాఢ మాసంలో వాడవాడలా ప్రతి వార్డులో శ్రీమావుళ్ళమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలను నిర్వహించడం ఎంతో శుభ పరిణామమని అన్నారు. ఆధ్యాత్మిక చింతనతోనే దైవ భక్తి అని, ప్రతిఒక్కరిలో భక్తి భావం కలిగి ఉండాలని, 45 ఏళ్లుగా సాంప్రదాయంగా అమ్మవారి జాతర వేడుకలను నిర్వహించడం అభినందనీయమని ఎమ్మెల్యే అంజిబాబు అన్నారు. అనంతరం శక్తి వేషాధారణలు, డప్పుల వాయిద్యాలతో గరగల నృత్యాలతో ప్రత్యేకంగా అలంకరణ చేసిన వాహనంపై అమ్మవారిని ఊరేగించారు. కార్యక్రమంలో జాతర కమిటీ సభ్యులు, కూటమి నాయ కులు కార్యకర్తలు అభిమా నులు వీర మహిళలు పాల్గొన్నారు.

# నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సీ కమిషన్ చైర్మన్ కొత్తపల్లి శ్యామ్యూల్ జవహర్ సన్మాన కార్యక్రమం

అక్షర విజేత గుంటూరు

గుంటూరు లోని ఆంధ్ర క్రిస్టియన్ కళాశాల ఏసీ కాలేజీ నందు ఈనెల 27వ తేదీన నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సీ కమిషన్ చైర్మన్ కొత్తపల్లి శ్యామ్యూల్ జవహర్ సన్మాన కార్యక్రమం పురస్కరించుకొని ఈరోజు విలేకరులు సమావేశం జరిగింది.ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు అడపా మోహన్ మాదిగ మరియు దళిత సంఘాల నాయకులు దళిత ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు అడపా మోహన్ మాదిగ మాట్లాడుతూ ఈ నెల 27 జరుగు సన్మాన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునివ్వడం జరిగింది.సన్మానం తో పాటుగా ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఎస్సీలకు సంబంధించిన వివిధ సమస్యలపై కూడా అర్జీలు తీసుకోవడం జరుగుతుందని,ఈ అవకాశాన్ని ఉమ్మడి గుంటూరు జిల్లాలోని షెడ్యూల్ కులాలకు చెందిన 59 కులాల వారు వారి వారి సమస్యలను చైర్మన్ దృష్టికి తీసుకురావడం కోసం అలానే చైర్మన్ సన్మానం జయప్రదం చేయడం కోసం తమ వంతు బాధ్యతగా ఉమ్మడి గుంటూరు జిల్లాలోని ఎస్సీ కమ్యూనిటీ కి చెందినవారు వేలాదిగా తరలి రావాలని పిలుపునివ్వడం జరిగినది.








# అభివృద్ధి సంక్షేమమే తెలుగుదేశం నినాదం

అక్షరవిజేత ,రామకుప్పం:

రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు కుప్పం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ పెద్దల సూచన మేరకు రామకుప్పం మండలంలో విజయవంతంగా సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు సోమవారం రామకుప్పం మండల కేంద్రంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు, మాజీ జడ్పిటిసి మునస్వామి, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు ఆంజనేయ రెడ్డి, రామకుప్పం యూనిట్ ఇంచార్జ్ సీతాపతి, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి పట్రా నారాయణ రామకుప్పం మండల కేంద్రంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొని ఇంటింటా వెళ్లి తెలుగుదేశం పార్టీ సంవత్సర కాలంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ తెలుగుదేశం పార్టీని ఆదరించాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ అభివృద్ధి సంక్షేమేని నినాదంగా పనిచేస్తుందని ఎల్లప్పుడూ ప్రజా సంక్షేమమే కోరుకుంటుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రాష్ట్రంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు విజయవంతంగా చేపట్టి ఎన్నికల వాగ్దానాల్లో ఇచ్చిన మేరకు సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తోందని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ కార్యదర్శి జయశంకర్, మాజీ ఎంపీటీసీ అలివేలు శ్రీనివాసులు, జిల్లా సాంస్కృతి విభాగం అధ్యక్షుడు గిరిదాసు, తెలుగు యువత నేత అవినాష్ రెడ్డి, బూత్ కన్వీనర్ మంజునాథ్, బాబు, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# హలాల్ హైదరాబాద్ ధమ్ బిర్యానీ హౌస్ ను ప్రారంభించిన మాజీ మంత్రివర్యులు, శాసనసభ్యులు ప్రత్తిపాటిపుల్లారావు





అక్షర విజేత చిలకలూరిపేట

, నరసరావుపేట సెంటర్ నందు నూతనంగా ఏర్పాటుచేసిన హలాల్ హైదరాబాద్ ధమ్ బిర్యానీ హౌస్ ను ప్రారంభించిన మాజీ మంత్రివర్యులు, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు నెల్లూరి సదాశివరావు , బండారుపల్లి సత్యం , కందుల రమణ , మద్దుమాల రవి , గట్టినేని రమేష్ , తోట సత్యం , బత్తినేని శ్రీను, తదితరులు పాల్గొన్నారు...

# సోమేశ్వర స్వామి దేవస్థాన చైర్మన్ గా బంగార్రాజు...

**-పంచారామక్షేత్ర ఆలయ అభివృద్ధికి కృషి చేయాలి .. ఎమ్మెల్యే అంజిబాబు....**



అక్షరవిజేత ,భీమవరం :



పంచారామ క్షేత్రామైన భీమవరం శ్రీసోమేశ్వర జనార్ధన స్వామి దేవస్థానం అభివృద్ధికి నూతనంగా ఏర్పాటు అవుతున్న పాలకవర్గ సభ్యులు కృషి చేయాలని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజ నేయులు (అంజిబాబు) అన్నారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆదివారం సోమేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ గా చింతలపాటి బంగార్రాజు నియమితులైన సందర్భంగా ఎమ్మెల్యే అంజిబాబు ను కలిసి సత్కరించారు. ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన ఏర్పాట్లు చేస్తూ ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. చైర్మన్ చింతలపాటి బంగార్రాజు మాట్లాడుతూ ఇచ్చిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు. అనంతరం బంగార్రాజును అభినందించి సత్కరించారు. కార్యక్రమంలో శివరాపుపేట వాస్తవ్యులు, కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు పాల్గొన్నారు.

# జవహర్ నవోదయ విద్యాలయంలో మెగా హెల్త్ క్యాంప్ రక్తదాన శిబిరం & హెచ్ పి వి వ్యాక్సిన్ డ్రైవ్

అక్షర విజేత ఎమ్మిగనూరు

ఎమ్మిగనూరు మండలం బనవాసి గ్రామంలోని పిఎం జవహర్ నవోదయ విద్యాలయంలో, కర్నూల్ అలుమ్ని %డ% వెల్ఫేర్ ట్రస్ట్ మరియు బచ్చు జనకిరామ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమంలో రక్తదాన శిబిరం మరియు హెచ్ పి వి వ్యాక్సిన్ డ్రైవ్ నిర్వహించబడింది.

ముఖ్య అతిథులుగా పాల్గొన్నవారు. ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి , మాధవరం రామకృష్ణ టీడీపీ నాయకుడు, మంత్రాలయం, శ్రీ ప్రవీణ్ కుమార్, సివిల్ జడ్జ్, కడప, ఇన్కమ్ టాక్స్ ఆఫీసర్, శ్రీ నాగరాజు , డీఈ, రోడ్లు మరియు భవనాలు శాఖ (%=డదీ%), శ్రీ కే. మల్లయ్య , ఎమ్మిగనూరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్, ప్రిన్సిపాల్ ఈ. పద్మావతి , ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, స్థానిక ప్రజాప్రతినిధులు, మరియు ప్రెస్ మిత్రులు పాల్గొన్నారు.క్యాంప్ ముఖ్యాంశాలు 200 మంది బాలికలకు హెచ్ పి వి వ్యాక్సిన్ ఇవ్వడం జరిగింది. 100 మంది పైగా రక్తదానం చేశారు.

ఈ కార్యక్రమం అనంతరం, (డి ఎం ఎఫ్.టి) నిధుల ద్వారా రూ. 30 లక్షల విలువైన అంతర్గత రోడ్ల మరమ్మతుల పనులను ప్రారంభించానుఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి. మాట్లాడుతూ, ప్రజారోగ్యం పట్ల మనం తీసుకోవాల్సిన బాధ్యతలో భాగంగా, యువత మరియు విద్యార్థుల్లో ఆరోగ్యంపై అవగాహన కలిగించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయి. అలాగే, ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన జవహర్ నవోదయ విద్యాలయం ఆలుమ్నీ ట్రస్ట్ సభ్యులకు, బచ్చు జనకిరామ్ ఫౌండేషన్, డాక్టర్ రవీంద్రబాబు , డాక్టర్ సాయివాణి కి నా హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు..



### నేతల ముందస్తు సూచనలు అమలు చేయని అధికారుల నిర్వాకం వల్లే

# ప్రధాన కూడళ్లు జలమయం...!?

**మున్సిపల్ అధికారుల ఉదాసీనత కావచ్చు , నిర్లక్ష్యం ఏదైనా కావచ్చు , ప్రధాన వ్యాపార కూడళ్లు. విద్యా బోధనలయల ప్రాంతాలు..**

**జలమయ్యాయి,విద్యార్థులు, వ్యాపారులు,ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురైయ్యారు..**

**పట్టణంలోసంజీవనగర్‌ను ముంచెత్తుతున్న వర్షపు నీరు ఇటీవల మున్సిపల్ కార్యాలయంలో జరిగిన సమీక్ష సమావేశంలో**

**సంజీవనగర్ వాసుల సమస్య శాశ్వత పరిష్కారం చేయాలని ప్రత్తిపాటి ఆదేశాలు**

అక్షర విజేత చిలకలూరిపేట

కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి మాజీ మంత్రి స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పట్టణాభివృద్ధిపై పదేపదే సమీక్ష సమావేశాలు నిర్వహించి మురుగు కాల్వల పై ఉన్న ఆక్రమణలు తొలగించి కాలువల్లో పేరుకుపోయిన షిల్ట్ ను తొలగించి కాలువలు శుభ్రం చేయాలని మున్సిపల్ అధికారులకు ఆదేశాలు ఇచ్చిన, మున్సిపల్ అధికారుల ఉదాసీనత కావచ్చు , నిర్లక్ష్యం ఏదైనా కావచ్చు , ప్రధాన వ్యాపార కూడళ్లు. విద్యా బోధనలయల ప్రాంతాలు.. జలమయ్యాయి.పట్టణంలోని 33వ వార్డు సంజీవనగర్ వాసులు ఏళ్ల తరబడి వర్షపునీటి సమస్యతో సతమతమవుతున్నారు. ప్రతి వర్షాకాలంలోనూ ఈ ప్రాంతం వాగును తలపించేలా నీటితో నిండిపోతుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పైనుంచి వచ్చే వర్షపునీరంతా అక్కడున్న కల్వర్టుల వల్ల సంజీవనగర్‌లోకి ప్రవహిస్తోందని, దీనివల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారు వాపోతున్నారు.వర్షపునీటితో పాటు పాములు, పురుగులు, చెత్తాచెదారం కూడా ఇళ్లలోకి చేరి ప్రజల ఆరోగ్యంపై ప్రభావం చూపుతోందని సంజీవనగర్ నివాసితులు మాజీమంత్రి స్థానిక శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు దృష్టికి తీసుకెళ్లడం వారు ఇటీవల స్థానిక పురపాలక సంఘ కార్యాలయంలో జరిగిన పట్టణాభివృద్ధి పై జరిపిన సమీక్ష సమావేశంలో ఆ వార్డు కౌన్సిలర్ ఆ సమావేశానికి హాజరు కాకపోయినా స్వయంగా మాజీమంత్రి స్థానిక ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు సంజీవనగర్ వాసులు పడుతున్న ఇబ్బందుల దృష్టిలో ఉంచుకొని ఆ



సమస్యకు శాశ్వత పరిష్కారం అయ్యేందుకు అంచనాలు తయారు చేసి పనులు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ , ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించడం జరిగింది..

# కోటంచ ఆలయంలో వనమోత్సవం

### -మొక్కలు నాటిన ఈవో మహేష్, చైర్మన్ బిక్షపతి

రేగొండ,

రేగొండ మండల కేంద్రంలోని కొడవటంచ గ్రామంలోని సుప్రసిద్ధ శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానము వనమోత్సవ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. శుక్రవారం వనమహోత్సవం లో భాగంగా మామిడి, ఉసిరి, రావి మర్రి తులసి మొదలగు మొక్కలను పూజార్ల వేద మంత్రాల మధ్యన ఆలయ ఆవరణలో నాటడం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఆలయంలో ఉండాల్సిన ఉసిరి రావి మర్రి తులసి వంటి మొక్కలను ను గుంతలు తవ్వి మొక్కలను ఈవో మహేష్, చైర్మన్ ముల్కనూరు బిక్షపతి ఆలయ సిబ్బందితో కలిసి నాటి నీటిని పోశారు. ప్రతి ఒక్క భారీ వృక్షాలు అయ్యేలా శ్రద్ధతో కాపాడుకుంటామని అందుకు తగిన ఏర్పాట్లు చేయనున్నట్లు వారు పేర్కొన్నారు.కార్యక్రమములో ఆలయ కార్యనిర్వాహణాధికారి యస్. మహేష్, ఆలయ చైర్మన్ ముల్కనూరి బిక్షపతి, ఆలయ అర్చకులు, ధర్మకర్తలు యం. ఓంకార్, యం. శ్రీధర్ ఆలయ గోరంట్ల శ్రావణ్,కొమురాజు రవి,సుధాకర్, నాగుల సుదర్శన్ ఆలయ డైరెక్టర్లు సిబ్బంది పాల్గొన్నారు.

**నేడు ఆలయంలో స్వామివారి కళ్యాణం..**

శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రతి ఏటా మాదిరి గానే లోక కళ్యాణార్థం స్వామి వారి జన్మ నక్షత్రమైన స్వాతి నక్షత్ర కళ్యాణం నేడు (శనివారం) ఉదయం 9 గంటల నుంచి శ్రీ సుదర్శన హెూమం, 10 గంటల నుంచి 11 గంటల వరకు శ్రీ స్వామివారి అభిషేకం, 11 గంటల నుంచి 12 గంటలకు



స్వామివారి కల్యాణం నిర్వహించడం జరుగుతుందని ఈవో మహేష్ తెలిపారు. శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ అనంతరం ఆరగింపు తో ఉత్సవాలు ముగుస్తాయని, ఈ కళ్యాణ మహెూత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారి కృపకు పాత్రులు కాగలరని ఈవో మహేష్ కోరారు.

# దేశం కోసం ప్రాణాలర్పించిన యోధుడు అల్లూరి సీతారామరాజు

తెలంగాణా జూలై 4: సాయుధపోరాటం ద్వారానే దేశానికి స్వాత్యంత్రం సిద్దిస్తుందని నమ్మి బ్రిటిష్ సామ్రాజ్యన్నే గడగడలాడించి దేశం కోసం ప్రాణాలను అర్పించిన ధీరుడు మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు అని కంటోన్మెంట్ బోర్డ్ మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ అన్నారు. న్యూ బోయినపల్లి వివేకానంద వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బోయినపల్లి ప్లే గ్రౌండ్ వద్ద అల్లూరి సీతారామరాజు 128 వ జయంతి కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన



జంపన ప్రతాప్ అల్లూరి చిత్రపటానికి పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏజెన్సీ ప్రాంతాల్లో బ్రిటిష్ వారి దురాగతాలు అత్యాచారాలు ఎదుర్కోవడానికి గిరిజనులకు అండగా నిలిచి సాయుధాపోరాటం చేసి బ్రిటిష్ వారిని ఎదుర్కొని దేశ స్వాతంత్రం కోసం 27 యేండ్ల వయస్సులోనే ప్రాణాలు అర్పించాడని అన్నారు. నేటి యువత అల్లూరి ఆశయాలను కొనసాగిస్తూ దేశ భక్తిని పెంపొందించుకోవాలని కోరారు.అనంతరం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోటుబుక్స్. బిస్కెట్స్ పంపిణి చేసారు.ఈ కార్యక్రమం లో అసోసియేషన్ అధ్యక్షుడు మద్ది భాస్కర్ రెడ్డి, శశిరాజ్ యాదవ్. మల్లెశు యాదవ్. దాదా రావు, గడ్డం సామ్యూల్,కృష్ణ, మహావీర్ చంద, ముత్యాలు. వరప్రసాద్. బండి శ్రీను, యాదగిరి, సాయిబాబాయదవ్,నర్సింగ్, రాజు, సురేష్,తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ భగత్ సింగ్ దొడ్డి కొమరయ్య 79వ వర్ధంతి

/శంకర్ పల్లి: శంకర్పల్లి పట్టణ కేంద్రంలో దొడ్డ దొడ్డి కొమరయ్య 79వ వర్ధంతి సందర్భంగా కురుమ కులస్తులందరూ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు అనంతరం విగ్రహ స్థాపన కోసం శంకర్పల్లి మున్సిపల్ కురుమ సంఘం ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య విగ్రహ స్థలం కోసం శంకర్పల్లి మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కురుమ కులస్తులందరూ ఐక్యమత్యంతో ఉండాలని అన్నారు అలాగే ఈరోజు శంకర్పల్లి మండలంలోని వివిధ గ్రామాలలో దొడ్డి కొమరయ్య 79వ వాడితే ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో శంకర్పల్లి మున్సిపల్ మండలంలోని వివిధ గ్రామాల కురుమ సంఘం నాయకులు కురుమ కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

### రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో.....

### మాజీ ముఖ్యమంత్రి, గవర్నర్ కొణిజేటి రోశయ్య జన్మదిన వేడుకలు

గోదావరిఖని

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి , తమిళ నాడు , కర్ణాటక రాష్ట్రాల మాజీ గవర్నర్ కొణిజేటి రోశయ్య జయంతి పురస్కరించుకొని శుక్రవారం రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) జె. అరుణ శ్రీ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి , ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామన్ , డి ఇ షాభాజ్ . సానిటరీ ఇన్స్పెక్టర్ కుమార స్వామి, ఆర్ ఓ ఆంజనేయులు , సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్ , ఆర్ ఐ శంకర్ రావు , హెల్త్ అసిస్టెంట్ సంపత్ , నగర పాలక సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.



### మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావుతో కలిసి ఎల్బీస్టేడియం సభకు బయలుదేరిన సీనియర్ నాయకులు రంగా రవీందర్ గుప్తా

తెలంగాణా జూలై 4: జై బాపు, జై భీం, జై సంవిధాన



కార్యక్రమంలో భాగంగా ఎల్బీ స్టేడియంలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే నేతృత్వంలో జరుగుచున్న కార్యక్రమానికి శుక్రవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రంగా రవీందర్ గుప్తా, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు తో కలిసి సభకు బయలుదేరారు. ఈ సందర్భంగా గుప్తా మాట్లాడుతూ.. అన్ని వర్గాల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు.

# గౌరారంలో ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ

### -పేదింటి కల నెరవేర్చడమే కాంగ్రెస్ లక్ష్యం

### -భూంరెడ్డి హనుమంత రెడ్డి

వర్గల్, మండల



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరు గ్యారంటీలో భాగంగా వర్గల్ మండలం గౌరారం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ నిర్వహించారు ఈ సందర్భంగా వర్గల్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భూంరెడ్డి హనుమంత రెడ్డి మాట్లాడుతూ పేదింటికల నెరవేర్చడమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యమని అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు తొమ్మిది రోజుల్లో 70 లక్షల 11వేల 984 మంది రైతులకు రైతుబంధు 9000 కోట్లు రైతుల ఖాతాలో జమ చేసిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. 18 నెలల్లో వ్యవసాయానికి ఒక లక్ష ఐదువేల రెండువందల అరవై ఆరు కోట్లు ఖర్చుచేసిన ఏకైక ప్రభుత్వం మన కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు దేశంలోని మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం మొదటగా ప్రవేశపెట్టిన ప్రభుత్వం మన ప్రజా ప్రభుత్వం అన్నారు. బడుగు బలహీన వర్గాలకు నాణ్యమైన సన్న బియ్యం పథకం ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తూముకుంట విష్ణువర్ధన్ రెడ్డి, జయాల వేణుగోపాల్, తాళ్ల భాను గౌడ్, గుండు నరసింహులు, పూదరి శ్రీనివాస్ గౌడ్, పూదరి యాదగిరి గౌడ్, బోరక రవి నాయకులు మరియు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.

# తబితా ఆశ్రమ పిల్లలకు నిరంతరం అండగా ఉంటాం

### -మహాలక్ష్మి పుట్టినరోజు సందర్భంగా 50వేల రూపాయలు చెక్ అందజేసిన పూలవేణి క్రాంతి కుమార్





రామగుండం

పెద్దపల్లి జిల్లా రామగుండంలో ని తబితా ఆశ్రమంలో శుక్రవారం రోజున పూలవేణి క్రాంతికుమార్ అనిత దంపతుల కుమార్తె మహాలక్ష్మి పుట్టినరోజు సందర్భంగా పిల్లల మధ్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆశ్రమ చిన్నారులకు నూతన బట్టలు మరియు భోజనం ఏర్పాటు చేయడం జరిగిందని, అలాగే తబితా ఆశ్రమం అభివృద్ధి కోసం రూపాయలు 50,000/- (యాభై వేల చెక్) నీ ఆశ్రమ నిర్వాహకులు భూక్యా వీరేందందర్ నాయక్ విమల దంపతులకు అందించిన్నారు. తబితా ఆశ్రమానికి మా వంతుగా నిరంతరం సహాయ సహకారాలు ఉంటాయని క్రాంతి కుమార్ తేలిపారు. మొదటి నుండి ఆశ్రమ అభివృద్ధి కి సహాయం చేస్తున్న క్రాంతి కుమార్ అన్న దంపతులకు ఆశ్రమ నిర్వాహకులు ధన్యవాదములు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో వారి బంధువులు, మిత్రులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ తరలి వెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు..



రేగొండ, :

హైదరాబాద్ ఎల్ బి స్టేడియంలో నిర్వహించే ఏఐసీసీ మల్లికార్జున ఖర్గే గ్రామ కమిటీ కాంగ్రెస్ అధ్యక్షుల ముఖ్య కార్యకర్తల ఆత్మీయ సమ్మేళన బహిరంగ సభలో పాల్గొనేందుకు ఉమ్మడి రేగొండపల్లి మండలాల నుంచి కాంగ్రెస్ శ్రేణులు భారీ ఎత్తున తరలి వెళ్లారు.భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పిలుపుమేరకు రేగొండ, గోరికొత్తపల్లి మండలాలలోని మాజీ తాజా ప్రజా ప్రతినిధులు, వివిధ పదవిలో ఉన్న నాయకులతో పాటు గ్రామ కమిటీ అధ్యక్షులు కార్యకర్తలు సమ్మేళన కార్యక్రమానికి తరలిరారు. ఉమ్మడి రేగొండ మండల కేంద్రంలోని పెట్రోల్ పంపు దగ్గర బస్సులు ఏర్పాటు చేసి కార్యకర్తలు నాయకులు తరలించారు. గ్రామ కమిటీ కాంగ్రెస్ అధ్యక్షుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ఉమ్మడి మండల పార్టీ అధ్యక్షుడు ఇప్పకాయల నరసయ్య, జిల్లా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గుటోజు కృష్ణయ్య, పిఏసిఎస్ చైర్మన్ నడిపెల్లి విజ్జన్ రావు, రాష్ట్ర నాయకులు నాయినేని సంపత్ రావు పుల్లూరి బాబురావు పున్నం రవి మైసా బిక్షపతి పట్టెం శంకర్ టౌన్ అధ్యక్షులు ఏనుగు రవీందర్ రెడ్డి, ఆలయ కమిటీ డైరెక్టర్ కోలేపాక సాంబయ్య, మాజీ తాజా గ్రామ కమిటీ అధ్యక్షులు నాయకులు బండి శ్రీనివాస్ గౌడ్, పెరమండ్ల తిరుపతి గౌడ్, కానుగుల తిరుపతి, వైనాల కుమారస్వామి కాశిట్టి రాజయ్య సూదనబోయిన ఓం ప్రకాష్ పుట్ట రవి అల్లే దేవేందర్, గూట్ల తిరుపతి సందెల మధుకర్ నాన్త రవీందర్ జువ్వాజి వీరస్వామి రొడ్డ భద్రయ్య తదితర గ్రామాల నాయకులు హైదరాబాదు బరంగ సభకు తరలి వెళ్లారు.



# బీసీ కాలనీలో బోరు వేసి నీటి దాహాన్ని తీర్చండి..

## -అధికారులకు కాలనీవాసుల విన్నపం..- బోరు వేస్తుంటేనే అడ్డుకున్న కొంతమంది వ్యక్తులు.

వెలిగండ్ల,
మండల కేంద్రమైన వెల్లిగండ్లలోని మరపగుంట్ల వెళ్లే రోడ్డు వెంబడిగల బీసీ కాలనీలో నీటి సమస్యతో తీవ్రంగా ఇబ్బంది ఎదుర్కోవాల్సి వస్తుందని స్థానిక కాలనీ మహిళలు కొంతమంది సోమవారం స్థానిక నాయకుడు ఆకులరాజ్ కుమార్ తో, కలసి తహసిల్దార్ వాసుకు, వారి సమస్యల గురించి విన్నవించుకోవడం జరిగినది. ఈ సందర్భంగా వారు మేము ఇక్కడ 1985 వ సంవత్సరము నుండి సర్వేనెంబర్ 347/2 లో అప్పటి ప్రభుత్వం వారు 30 కుటుంబాల వారికి పట్టాలు మంజూరు చేసి ఇల్లు కట్టించారని, అలాగే విశాలమైనటువంటి 60 అడుగుల రోడ్లు కూడా ఏర్పాటు చేశారన్నారు. సరైనటువంటి నీటి సదుపాయం లేక ఎన్నో రోజుల నుంచి నీటి సమస్యతో బాధపడుతున్న అధికారులకు మా గోడు విన్నవించిన పట్టించుకోలేదన్నారు. గత వారం రోజుల క్రితం స్థానిక సర్పంచ్ బోరు వేయించడానికి ముందుకు రావడం జరిగిందని బోరు వేస్తుండగానే కొంతమంది వ్యక్తులు అక్కడికి వచ్చి ఇక్కడ బోరు వేయడానికి వీలు లేదని అడ్డుకోవడం జరిగిందని తెలిపారు. ఈ విషయాన్ని అధికారులుగా మీరు మా ఇబ్బందులు గమనించి మాకు బోరు ఏర్పాటు చేసి నీటి సమస్యల నుండి కాపాడాలన్నారు. తదుపరి వీరు తహసిల్దార్ వాసు కు స్థానిక ఎంపీడీవో మహబూబ్ బాషా సమక్షంలో వినతి పత్రాన్ని అందించారు. మాట్లాడుతూ అక్కడ బోర్ వేసే విషయాన్ని పరిశీలించి మీకు తగిన న్యాయం చేస్తానని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. మహిళలు ఎస్తేరమ్మ, జోగిపర్తి మారమ్మ, మేరీ, టి.సునీత, తదితరులు పాల్గొన్నారు.








# AIIEA 75వ ఆవిర్భావ దినోత్సవము

కావలి,
AIIEA 75వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జోమవరంరోజున %×జజుఖ%,కావలి ఆద్వర్యంలో ఆశానికేతన్(తాళ్లపాలెం) కేంద్రానికి నిత్యావసర సరుకులు వితరణ చేయడం జరిగింది. ఈకార్యక్రమం లో బ్రాంచ్ ఉద్యోగులతో బాటు భారతీయ జీవిత బీమా సంస్థ,కావలి మేనేజర్ ఏ.బాలాజీ బాబు,%×జజుఖ% అధ్యక్ష కార్యదర్సులు సి హెచ్ .ఫణీంద్ర కుమార్,బి. సాయినాథ్ సింగ్,ఆశానికేతన్ సభ్యులు జషింత,పి.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# డా.రామస్వామి కుమారుని వివాహ వేడుకల్లో పాల్గొన్న బీద

కావలి,
సోమవారం రోజున చెన్నైలో జరిగిన ఆర్యవైశ్య ప్రముఖులు, రామస్వామి మల్టీ స్పెషాలిటి హాస్పిటల్ అధినేత డా.రామస్వామి కుమారుని వివాహ మహోత్సవం వేడుకలో పాల్గొన్న పెద్దలు, రాజ్యసభ సభ్యులు డా. బీద మస్తాన్ రావు యాదవ్ నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది.



# జిల్లాలో ఇంటి పన్ను వసూళ్లు గోల్ మాల్ పై చర్యలు ఎక్కడ?

### -పర్యవేక్షణ లోపం తో సిబ్బంది చేతివాటం
### -కలెక్టర్ చర్యలు తీసుకోవాలి-వీరభద్రాచారి డిమాండ్

ఒంగోలు,
జిల్లాలోని గ్రామ పంచాయతీ లలో మార్చి కి ముగిసిన ఇంటి పన్ను,ఇతరత్రా పన్నులు వసూలు చేసి లక్షలాది రూపాయలు జమ చేయకుండానే,పాలనకు చెందిన పంచాయతీ రికార్డులు అప్ప చెప్పకుండా నే, కనీసం గ్రామ సర్పంచ్ అనుమతులు లేకుండా నే ఇటీవల కార్యదర్శి,సచివాలయం సిబ్బంది బదిలీలు పేరుతో బదిలీ చేసి వారిని రిలీవ్ చేసిన పంచాయతీ అధికారుల తీరు భాద్యత రాహిత్యం అని సర్పంచుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు జి.వీరభద్రాచారి విమర్శించారు. సోమవారం కార్యాలయంలో లో విలేఖరులతో మాట్లాడుతూ జిల్లాలో ప్రతి పంచాయతీలో పన్నుల గోల్ మాల్ జరిగిందని, వాటాలు అందుకొని మండల, జిల్లా అధికారులు అవినీతిని ప్రోత్సహి స్తున్నారని వీరభద్రాచారి మండిపడ్డారు.కలెక్టర్ గారు తక్షణమే ప్రత్యేక అధికారులను నియమించి గ్రామాల్లో వసూలైన ఇంటి పన్ను ఇతర పన్నుల వసూళ్లు పై విచారణ జరిపి, తగు చర్యలు ద్వారా ప్రజాధనాన్ని కాపాడాలని కోరారు.కార్యదర్శులు బదిలీల లో కూడా అనేక అవకతవకలు జరిగాయని, ఇప్పటికీ బేరసారాల తో జిల్లా కార్యాలయం తీరిక లేకుండా ఉందన్నారు. రికార్డులు సర్పంచ్ సమక్షంలో అప్ప చెప్పకుండా రిలీవ్ చేసిన యెడల ఆర్థిక అవక తవకలకు అధికారులే భాద్యత వహించాలని వీరభద్రాచారి డిమాండ్ చేశారు.



# సుపరిపాలన-తొలిఅడుగు కార్యక్రమంలో పాల్గొన్న డీసీఎంఎస్ చైర్మన్.. శ్యామల



వెలిగండ్ల,
కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కుఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు వెలిగండ్ల మండలంలోని కంకణంపాడు పంచాయతీ సూధనగుంట్ల గ్రామంలో సోమవారం సు పరిపాలన – తొలి అడుగు కార్యక్రమాన్ని టిడిపి నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీఎంఎస్ చైర్మన్ శ్యామల. కాశిరెడ్డి టిడిపి నాయకులు ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలను పంచుతూ సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. తదుపరి కాశిరెడ్డి మాట్లాడుతూ, సూపర్ సిక్స్ హామీలను ప్రభుత్వం చిత్తశుద్ధితో అమలు చేస్తుందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేవా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం చేసిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించారు. అనంతరం వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో టిడిపి అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, నాయకులు చిలకల కృష్ణారెడ్డి, చిలకల. వెంకటేశ్వర్లు, కర్నాటి భాస్కర్ రెడ్డి, బొప్పరాజు లక్ష్మీనారాయణ, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్కూల్లో టీచర్‌గా మారిన ఎమ్మెల్యే





కావలి,
అల్లూరు మండలం నార్త్ మోపూరు పాఠశాల విద్యార్థులతో సరదాగా గడిపిన ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి .అల్లూరు మండలం నార్త్ మోపూరు మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి శుక్రవారం సందర్శించారు..రోజా పూలతో ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికిన విద్యార్థులు,ఉపాధ్యాయులు.విద్యార్థులను స్కూల్లో భోజనం ఎలా ఉందని అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే.. ప్రతి విద్యార్థిని పైకి లేపి జీవితంలో ఏమవుతారు అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే..సార్ మేము పోలీస్ అవుతాము,మేము డాక్టర్ అవుతామని ఎమ్మెల్యేకి చెప్పిన విద్యార్థులు..విద్యార్థుల మాటలకు ఆనంద వ్యక్తం చేసిన ఎమ్మెల్యే.. తల్లికి వందనం అందిన తీరును విద్యార్థులు అడిగి తెలుసుకున్నారు..చక్కగా చదువుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఎమ్మెల్యే వారికి తెలిపారు.. స్కూల్ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపిన ఎమ్మెల్యే..

# సీఎం పాలనానుభవంతో రాష్ట్రాభివృద్ధి

- నిత్యం ప్రజల సంక్షేమం కోసం పనిచేసే వ్యక్తి చంద్రబాబు
- ఏడాది కాలంలో చేపట్టిన సంక్షేమాన్ని వివరించేందుకే సుపరిపాలనలో తొలి అడుగు
- కావలి రూరల్ మండలం చలంచర్లలో ఇంటింటి ప్రచారం
- హాజరైన ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి
- 6 కోట్ల విలువైన అభివృద్ధి పనులను ప్రారంభించిన నేతలు.




కావలి,
రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలనానుభవంతోనే రాష్ట్రం అన్నివిధాలా అభివృద్ధి చెందుతోందని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నా ప్రజా సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తూ ముందుకు సాగుతున్నారని వివరించారు. సోమవారం కావలి నియోజకవర్గంలోని కావలి మండలం, చలంచర్ల పంచాయతీలో నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు.. ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డితో కలిసి ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమం సందర్భంగా చలంచర్ల పంచాయతీలో రూ.6 కోట్ల నిధులతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ.. కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. ప్రజలకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. వారిని ఆప్యాయంగా పలకరిస్తూ తల్లికి వందనం, పింఛన్లు వంటి పథకాల అమలుపై ప్రజలను అడిగి వారి అభిప్రాయాలు సేకరించారు. సీఎం చంద్రబాబు పాలన బాగుందా అని తెలుసుకున్న ఎంపీ వేమిరెడ్డి, ఎమ్మెల్యే కృష్ణారెడ్డి.. వారి సమాధానాలపై హర్షం వ్యక్తం చేశారు. ఇంకా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నాయని ఆరా తీశారు.ఇంటింటికి తెలుగుదేశం సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నా ప్రజలను ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్న ఘనత చంద్రబాబు కే దక్కుతుందన్నారు. ఈ ఏడాది కాలంలో 20 సార్లు ఢిల్లీ వచ్చిన సీఎం.. ఒక్క క్షణం కూడా తీరిక లేకుండా పనిచేస్తున్నారని వివరించారు. నిత్యం కేంద్ర మంత్రులను కలుస్తూ.. రాష్ట్రానికి రావాల్సిన నిధులు, ప్రాజెక్టులను సాధిస్తుంటారని పేర్కొన్నారు. ఇంతలా కష్టపడి పనిచేసే సీఎం గారి పాలనలో పనిచేయడం అదృష్టంగా భావిస్తున్నామని చెప్పారు. కావలి అభివృద్ధికి ఎమ్మెల్యే కృష్ణారెడ్డి ఎంతో కష్టపడుతున్నారని, ఈ రోజు దాదాపు 6 కోట్ల విలువైన అభివృద్ధి పనులను ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు. కావలి నియోజకవర్గం తన సొంత ప్రాంతమని, ఈ ప్రాంత అభివృద్ధికి తప్పకుండా కట్టుబడి ఉన్నామన్నారు. బిపిసిఎల్, దగదర్తి ఎయిర్‌పోర్ట్ వంటి ప్రాజెక్టులతో కావలిలో యువతకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని వివరించారు. ఎమ్మెల్యే కృష్ణారెడ్డి .ప్రజలకు పేరు పెట్టి పిలవడం అమితానందాన్ని ఇస్తోందన్నారు. 2018లో చలంచర్ల గ్రామంలో విపిఆర్ అమృత ధార వాటర్ ప్లాంట్ పెట్టామని, నాటి నుంచి నేటి వరకు నిరంతరాయంగాపనిచేస్తోందన్నారు. గ్రామంలో ప్రజల ఆప్యాయతానురాగాలు మర్చిపోలేమని అన్నారు. జిల్లావ్యాప్తంగా ఫౌండేషన్ ఆధ్వర్యంలో దాదాపు 200 వాటర్ ప్లాంట్లను స్థాపించామని పేర్కొన్నారు. కావలి అభివృద్ధి గురించి ఎమ్మెల్యే కృష్ణారెడ్డితో చర్చించానని, కచ్చితంగా నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి ఆదర్శప్రాయంగా తీర్చిదిద్దుతామన్నారు.ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. కావలి నియోజకవర్గంలో చలంచర్ల గ్రామం తనను అక్కున చేర్చుకుందని, అందుకే గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టామన్నారు. ఇంకా అనేక పనులు పూర్తి చేయాల్సి ఉందని చెప్పారు. చలంచర్ల రోడ్డు నిర్మాణం పూర్తయిందని, జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి మంచినీరు ఇస్తున్నామన్నారు. సిరిపురంలో విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటు చేసి ఈ ప్రాంతంలో లో వోల్టేజ్ సమస్యను పరిష్కరిస్తామన్నారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డితో కలిసి నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు పూర్తిస్థాయిలో కృషి చేస్తామన్నారు. ఎంపీ వేమిరెడ్డి కి పబ్లిసిటీ అంటే నచ్చదని, విస్తృతంగా సేవా కార్యక్రమాలు చేస్తూ అందరిని ఆదుకుంటారన్నారు. 2018లో ఈ గ్రామంలో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసి తాగునీరు అందించారని గుర్తు చేశారు. కావలి నియోజకవర్గాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ ఛైర్‌పర్సన్ పోతుగంటి అలేఖ్య, కావలి రూరల్ మండల అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి ముప్పాళ్ల వెంకటరావు, రాం ప్రసాద్, ఛాగంటి వెంకటేశ్వర్లు, గుర్రం సునీల్, బూత్ ఇన్చార్జిలు, క్లస్టర్ ఇన్‌ఛార్జిలు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# డ్రాగన్ బ్యూటీ.. అగ్గిరాజేసే అందం..!

ఒక్క సినిమా హిట్టు పడితే చాలు సినీ పరిశ్రమలో తమ ఫేట్ మారిపోతుంది. అప్పటిదాకా సినిమాలు చేసినా కూడా ఒక్క హిట్ సినిమా వల్ల డజన్ల కొద్దీ ఛాన్స్ లు వస్తుంటాయి. :

ఒక్క సినిమా హిట్టు పడితే చాలు సినీ పరిశ్రమలో తమ ఫేట్ మారిపోతుంది. అప్పటిదాకా సినిమాలు చేసినా కూడా ఒక్క హిట్ సినిమా వల్ల డజన్ల కొద్దీ ఛాన్స్ లు వస్తుంటాయి.

ప్రస్తుతం ఇలాంటి ఫేజ్ లోనే ఉంది డ్రాగన్ బ్యూటీ కయదు లోహర్. హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చి ఇప్పటికే సినిమాలు చేస్తున్నా కూడా అమ్మడు అంతగా పాపులర్ అవ్వలేదు. తెలుగులో ఆల్రెడీ శ్రీవిష్ణుతో అల్లూరి సినిమా చేసింది కయదు లోహర్. ఆ టైంలో అమ్మడిని అసలు ఎవరు పట్టించుకోలేదు. కానీ ప్రదీప్ రంగనాథ్ డ్రాగన్ సినిమా రిలీజైన దగ్గర నుంచి కయదు కనిపిస్తే చాలు హడావిడి చేస్తున్నారు. కయదుకి వచ్చిన ఈ క్రేజ్ ఆమెకు వరుస అవకాశాలు వచ్చేలా చేస్తున్నాయి. డ్రాగన్ సినిమాలో కయదు గ్లామర్ షో కుర్రాళ్లని ఎట్రాక్ట్ చేసింది. కయదు తెలుగులో కూడా మంచి క్రేజ్ సంపాదించింది. ప్రస్తుతం అమ్మడు మాస్ కా దాస్ విశ్వక్ సేన్ తో ఫంకీ సినిమాలో నటిస్తుంది. రవితేజ అనార్కలిలో కూడా ఉందని టాక్. ఐతే ఎలాగు సినిమా ఆఫర్లతో సూపర్ జోష్ లో ఉన్న కయదు అది చాలదు అన్నట్టుగా తన సోషల్ మీడియా ఫోటో షూట్స్ తో కూడా అదరగొట్టేస్తుంది. అమ్మడి ఫోటో షూట్స్ ఇలా షేర్ చేస్తే అలా వైరల్ అవుతున్నాయి. లేటెస్ట్ గా కయదు లోహర్ చంకీల డ్రెస్ లో తళతళ మెరుస్తుంది. ఈ ఫోటో షూట్స్ కూడా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. అగ్గి రాజేస్తున్న అందం.. గుండెల్ని గుచ్చేసే చూపులతో కయదు హృదయాలను మెలిపెట్టెస్తుందని చెప్పొచ్చు. డ్రాగన్ ఒక్క హిట్ తోనే అమ్మడు ఈ రేంజ్ పాపులారిటీ సంపాధించగా ఇక నెక్ట్స్ అమ్మడి ఖాతాలో మరో హిట్ పడితే మాత్రం ఇక తిరుగు లేని క్రేజ్ తెచ్చుకునేలా ఉంది. తెలుగులో మాత్రం కయదుకి మంచి బజ్ ఏర్పడింది. విశ్వక్ సేన్ తో ఫంకీ సినిమాలో ఆమె స్పెషల్ ఎట్రాక్షన్



అవుతుందని చెప్పొచ్చు. అనుదీప్ డైరెక్షన్ లో వస్తున్న ఫంకీతో కయదు టాలీవుడ్ కి మరోసారి రీ ఎంట్రీ ఇస్తుంది. తనకు వచ్చిన ఈ క్రేజ్ ని ఎంజాయ్ చేస్తున్న కయదు రెగ్యులర్ ఫోటో షూట్స్ తో ఫాలోవర్స్ ని ఎంటర్టైన్ చేస్తుంది. కయదు గ్లామర్ షోకి సెపరేట్ ఫ్యాన్ బేస్ ఉంది. చూస్తుంటే అమ్మడు సౌత్ లో టాప్ రేంజ్ కి వెళ్లేలా ఉందని చెప్పొచ్చు

# రెడ్ ఫ్రాక్‌లో గుబులు పుట్టించిన ప్రగ్య



హాఫ్ షోల్డర్ ఫ్రాక్ లో స్టన్నింగ్ ఫోజులతో గుబులు రేపింది. ప్రగ్య టోన్డ్ బాడీ .. థై థండర్ సొగసులు యూత్ కి స్పెషల్ ట్రీట్. అందం ఉంది .. వేడి ఉంది.. క్రీగంటి చూపులతో కల్లోలం సృష్టించగలదు.. వలపు బాణాలు విసిరి కుర్రకారును స్పెల్ బౌండ్ చేయగలదు. అందుకే జయాపజయాలతో సంబంధం లేకుండా ప్రగ్య జైశ్వాల్ తెలుగు చిత్రసీమలో వరుసగా అవకాశాల్ని అందుకుంటోంది. అఖండ లాంటి బ్లాక్ బస్టర్ లో నటించిన ప్రగ్య, ఇప్పుడు ఎన్బీకే సరసన అఖండ 2 లోను అవకాశం అందుకుంది. మరోవైపు %-%టైసన్ నాయుడు%-% అనే చిత్రంలోను కథానాయికగా నటిస్తోంది. ఒకేసారి టాలీవుడ్ లో క్రేజీ చిత్రాల్లో నటిస్తూ బిజీగా ఉంది. అదే సమయంలో ప్రగ్య తన అభిమానులకు సోషల్ మీడియాల్లో నిరంతరం టచ్ లో ఉంది. ఈ వేదికపై వరుస ఫోటోషూట్లతో వేడి పెంచుతోంది. తాజాగా ఈ ముంబై బ్యూటీ రెడ్ హాట్ లుక్ లో ప్రత్యక్షమైంది. హాఫ్ షోల్డర్ ఫ్రాక్ లో స్టన్నింగ్ ఫోజులతో గుబులు రేపింది. ప్రగ్య టోన్డ్ బాడీ .. థై థండర్ సొగసులు యూత్ కి స్పెషల్ ట్రీట్. స్టూడియో సెటప్ లో ఫోటోషూట్ ప్రగ్యను మరో స్థాయిలో ఎలివేట్ చేసింది. ముఖ్యంగా ఈ భామ టోన్డ్ బాడీ మెరుపులు ఇంటర్నెట్‌లో వైరల్‌గా మారాయి. ప్రగ్య ఇటీవల ముంబైలో తన బెస్ట్ ఫ్రెండ్స్ లక్ష్మి మంచు, రకుల్ ప్రీత్ లతో ఎక్కువగా షికార్లు చేస్తూ కనిపిస్తోందతి. ఆ ముగ్గురూ కలిస్తే రచ్చ రచ్చే. ఇంతకుముందు బీచ్ వెకేషన్ లో బోట్ షికార్ చేస్తున్న ఫోటోగ్రాఫ్స్ వైరల్ అయ్యాయి. బికినీ బీచ్ సెలబ్రేషన్, రెస్టారెంట్ పార్టీ, పబ్ లైఫ్.. కాదేదీ జాలీ లైఫ్ కనర్హం



# దేశవాళీ సీజన్ కోసం బెంగాల్ జట్టులో మహ్మద్ షమీకి చోటు

ఐపీఎల్ 2025 సీజన్ తర్వాత ఎలాంటి క్రికెట్ ఆడని పేసర్ పేసర్ మహమ్మద్ షమీ ఇటీవల తరచుగా గాయాలతో సతమతమవుతున్నాడు. ఇంగ్లండ్ టెస్టు సిరీస్ కు కూడా గాయం కారణంగానే అతడిని సెలెక్టర్లు పక్కనబెట్టారని వార్తలు వచ్చాయి. ఈ నేపథ్యంలో, రాబోయే 2025-26 దేశవాళీ సీజన్ కోసం బెంగాల్ ప్రకటించిన 50 మంది ఆటగాళ్ల జాబితాలో ఈ ఫాస్ట్ బౌలర్ చోటు దక్కించుకున్నాడు. 34 ఏళ్ల షమీ ఐపీఎల్ 2025 సీజన్ తర్వాత ఎలాంటి క్రికెట్ ఆడలేదు. ఈ ఏడాది సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు ప్రాతినిధ్యం వహించాడు. కానీ, అనుకున్న స్థాయిలో రాణించలేదు. ఇక, టీమిండియా తరపున 2025 ఛాంపియన్స్ ట్రోఫీ బరిలోకి దిగాడు. భారత జట్టు విజేతగా నిలవడంలో తనవంతు పాత్ర పోషించాడు. అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా వరుణ్ చక్రవర్తితో సమంగా నిలిచాడు. ఈ ఇద్దరూ టోర్నీలో తొమ్మిది వికెట్లు పడగొట్టారు. 2023 వన్డే ప్రపంచ కప్ లో గాయపడిన తర్వాత షమీ తన చీలమండకు సర్జరీ చేయించుకున్న విషయం తెలిసిందే. ఆ తర్వాత కోలుకుని పునరాగమనం గట్టిగానే చేశాడు. రంజీ ట్రోఫీలో అతడు మధ్యప్రదేశ్‌పై ఆడిన బెంగాల్ ఆడిన మ్యాచ్‌లో 11 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో షమీ ఏడు వికెట్లు పడగొట్టడంతో పాటు కీలకమైన 37 పరుగులు చేసి, బెంగాల్ విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఆ తర్వాత 2024లో ఇంగ్లండ్‌తో జరిగిన నాలుగు వైట్-బాల్ మ్యాచ్‌లలో ఆడటం ద్వారా 34 ఏళ్ల షమీ విజయవంతంగా జాతీయ జట్టులోకి తిరిగి వచ్చాడు. అయితే, ప్రస్తుతం జరుగుతున్న ఇంగ్లండ్ టెస్టు సిరీస్‌కు తాను ఫిట్‌గా లేనని ప్రకటించడంతో షమీని ఎంపిక చేయలేదు. ఇప్పుడు రాబోయే దేశవాళీ సీజన్ కోసం బెంగాల్ జట్టులో షమీ చోటు దక్కించుకున్నాడు. ఆయనతో పాటు అభిమన్యు ఈశ్వరన్, ఆకాశ్ దీప్, ముఖేశ్ కుమార్, షాబాజ్ అహ్మద్, అభిషేక్ పోరెల్ వంటి కీలక ప్లేయర్లు బెంగాల్ విడుదల చేసిన 50 మంది సభ్యుల ప్రాబబుల్స్ జాబితాలో ఉన్నారు.

# ‘ఆదిపురుష్’ సీతాదేవికి పెద్ద ఆఫర్



1- నేనొక్కడినే, దోచేయ్ లాంటి చిత్రాలతో కృతి సనోన్ తెలుగు ప్రేక్షకులకు సుపరిచితం. కానీ ఇక్కడ తొలి రెండు సినిమాలు డిజాస్టర్లుగా మారడంతో, ఈ భామ పూర్తిగా బాలీవుడ్ కే పరిమితమైంది. హిందీ చిత్రసీమలోను ఆశించిన విజయాలు దక్కలేదు. కానీ మిమీ చిత్రంలో తన అద్భుత నటనకు గాను ఉత్తమ నటిగా జాతీయ అవార్డును అందుకుంది. ఆ తర్వాత కృతి సనోన్ కెరీర్ పరంగా వెనుదిరిగి చూసిందే లేదు. కరీనా, టబుతో కలిసి క్రూ లాంటి బ్లాక్ బస్టర్ లోను కృతి నటించింది. ఈ బ్యూటీ ఇటీవలి కాలంలో ఏ-లిస్టర్ స్టార్‌గా బాలీవుడ్‌లో వెలిగిపోతోంది. %కూశ్రీంశీ =ముఒ% - మెగాస్టార్ సినిమాకు కూడా తప్పట్లేదుగా! ప్రస్తుతం రణవీర్ సింగ్ కథానాయకుడిగా ఫర్హాన్ అక్తర్ దర్శకత్వం వహిస్తున్న ‘డాన్ 3’లో కృతి కథానాయికగా ఎంపికైంది. ఆ మేరకు ఫర్హాన్ అక్తర్- రితేష్ సిధ్వానీలకు చెందిన ఎక్సెల్ ఎంటర్‌టైన్‌మెంట్ ఒక ప్రకటనను జారీ చేసింది. ఒక పత్రికా ప్రకటనలో ఫర్హాన్ దర్శకుడిగా రంగ ప్రవేశం చేస్తున్నాడని, డాన్ 3 జనవరి 2026లో సెట్స్ పైకి వెళ్లనుందని ప్రకటించారు. ఈ చిత్రంలో రణ్‌వీర్ సింగ్, కృతి సనన్ ప్రధాన పాత్రల్లో నటించనున్నారు. డాన్ 3 బృందం ఇంకా ‘ఎ-లిస్టర్ విలన్’ కోసం వెతుకుతోందని తెలిపారు. ప్రస్తుతం నిర్మాతలు భీకరమైన విలన్ పాత్రను పోషించడానికి అగ్రశ్రేణి నటుడితో చర్చలు జరుపుతున్నట్లు సమాచారం. నిజానికి ఈ చిత్రంలో విక్రాంత్ మాస్సే విలన్ పాత్రలో నటించాల్సి ఉంది. కానీ క్రియేటివ్ డిఫరెన్సెస్ కారణంగా అతడు తప్పుకున్నాడు. ఆ తర్వాత అదే పాత్ర కోసం టాలీవుడ్ స్టార్ విజయ్ దేవరకొండను ఫర్హాన్ బృందం సంప్రదించారు. కానీ విజయ్ కూడా దీనిని తిరస్కరించాడు. ఆ ఇద్దరూ కాదనుకోవడానికి కారణం తమకు ఆఫర్ చేసిన పాత్రలో విషయం లేకపోవడమేనని గుసగుసలు వినిపిస్తున్నాయి. సినిమాలోని నెగటివ్ క్యారెక్టర్‌లో లోతు లేకపోవడంతో ఆ ఇద్దరూ ఒకే చెప్పలేదని టాక్ వినిపిస్తోంది. ప్రస్తుతం ఒక అగ్ర నటుడితో ఫర్హాన్ మంతనాలు సాగిస్తున్నారు. త్వరలోనే విలన్ ని కూడా ప్రకటించేందుకు అవకాశం ఉందని తెలిసింది. అయితే డాన్ 3లో రణ్ వీర్ ప్రధాన పాత్రలో నటించడం షారూఖ్ అభిమానులకు నచ్చడం లేదు. దీనిని బాగా అర్థం చేసుకున్న ఫర్హాన్ ఇప్పుడు ఒక తెలివైన ఎత్తుగడ వేస్తున్నాడని తెలిసింది. డాన్ 3లో అతిథి పాత్రలో నటించేందుకు షారూఖ్ ని ఒప్పించారని కూడా చెబుతున్నారు. అయితే దీనిని అధికారికంగా ప్రకటించాల్సి ఉంటుంది.

# తెలుగు ప్రేక్షకులందరికీ నా పాదాభివందనాలు: కిరీటి రెడ్డి

**-జూనియర్ సినిమాతో హీరోగా పరిచయమైన గాలి జనార్దన్ రెడ్డి తనయుడు కిరీటి**

**-ప్రేక్షకుల ముందుకు వచ్చిన సినిమా**

**-తెలుగులో మంచి ఆదరణ లభించడంతో తెలుగు ప్రేక్షకులకు కిరీటి కృతజ్ఞతలు**

**-ఈ మేరకు ఎక్స్ వేదికగా స్పెషల్ పోస్ట్ పెట్టిన హీరో**

పారిశ్రామికవేత్త గాలి జనార్దన్ రెడ్డి తనయుడు కిరీటి రెడ్డి హీరోగా పరిచయమైన చిత్రం జూనియర్. నిన్న ఈ మూవీ ప్రేక్షకుల ముందుకు వచ్చింది. శ్రీలీల, జెనిలియా డిసౌజా, రవిచంద్రన్, రావు రమేశ్, ఆచ్యుత్ రావు తదితరులు ప్రధాన పాత్రల్లో నటించిన ఈ చిత్రానికి రాధాకృష్ణారెడ్డి దర్శకత్వం వహించారు. సాయి శివానీ సమర్పణలో వరాహి చలన చిత్ర, సాయి కొర్రపాటి ప్రొడక్షన్ బ్యానర్‌లపై రజనీ కొర్రపాటి నిర్మించారు. తెలుగుతో పాటు కన్నడ భాషలో ఈ చిత్రం శుక్రవారం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అయితే, ఈ సినిమాకు తెలుగులో మంచి ఆదరణ లభించడంతో తెలుగు ప్రేక్షకులకు కిరీటి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ‘ఎక్స్’ (ట్విట్టర్) వేదికగా ఒక పోస్టు పెట్టారు. “తెలుగు ప్రేక్షకులందరికీ నా పాదాభివందనాలు. ‘జూనియర్’కు వస్తున్న ప్రేమ, ఆదరణను చూస్తుంటే నాకు ఎంతో ఆనందంగా ఉంది. మేము ఎంతో నిజాయితీగా, హృదయపూర్వకంగా ఈ సినిమాను తీశాం. మీకు మంచి సినిమాలు అందించడానికి మేము ఎల్లప్పుడూ శ్రమిస్తూనే ఉంటాం. మీ ప్రేమ, ఆశీర్వాదం ఎప్పటికీ ఇలానే కొనసాగాలని మనస్ఫూర్తిగా ఆశిస్తున్నాను” అంటూ కిరీటి తన పోస్టులో రాసుకొచ్చారు.

